అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 285 | 27-11-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00




## దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

- కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం
- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్

2 లో..

దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది.



## మొరాయించిన గూగుల్ మీట్..

2 లో..

ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధ వారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

- ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!
- విచారణలో కీలక విషయాలు వెల్లడి

తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు.



## అవినీతి అనకొండ సీఎం రేవంత్

- మున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

2



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపా దనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది.

## జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

- వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్

7





## లోటుపాట్లు లేకుండా ఎన్నికలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు, భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ చర్చించారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. అదనపు డీజీ మహేష్ భగవత్, పంచాయతీ రాజ్ డైరెక్టర్ సృజన ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

ఎన్టీపీసీ చౌక విద్యుత్ ఎందుకుతిరస్కరించారు పతి నిర్ణయంలో కమీషన్..ఇదే రేవంత్ పాలన"
రేవంత్ ప్రభుత్వంపై మరోసారి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

7



2



## భయాన్ని బలహీన పరుస్తున్నారు

- పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?
- రాయితీలు ఇవ్వడం సరికాదు
- ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది
- ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం

7 లో..



## ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

## కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

7 లో..



## ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

7

- విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు

## మొరాయించిన గూగుల్ మీట్..

### దేశవ్యాప్తంగా నిలిచిపోయిన సేవలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ప్రముఖ వీడియో కాన్ఫరెన్సింగ్ ప్లాట్‌ఫాం గూగుల్ మీట్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి తీవ్ర అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులు ఆన్‌లైన్ సమావేశాల్లో చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లాగిన్ సమస్యలతో పాటు, చాలామందికి “502 ఎర్రర్” అనే సందేశం కనిపిస్తుండటంతో గందరగోళం నెలకొంది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ ‘డౌన్‌డిటెక్టర్’ నివేదిక ప్రకారం, సుమారు 65 శాతం మంది యూజర్లు వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయలేకపోతున్నారు. మరో 33 శాతం మంది సర్వర్ కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. ఈ సమస్య ప్రధానంగా భారత్‌లోని వినియోగదారులపై ప్రభావం చూపుతున్నప్పటికీ, ఇతర దేశాల నుంచి కూడా కొందరు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ అంతరాయంపై గూగుల్ స్పందించింది. తమ సర్వీసుల్లో సమస్య తలెత్తినట్లు కంపెనీ స్టేటస్ డ్యాష్‌బోర్డులో నిర్ధారించింది. అయితే, సమస్యకు గల కారణాలు, పరిష్కారానికి పట్టే సమయంపై స్పష్టత ఇవ్వలేదు. ఈ సాంకేతిక లోపం కారణంగా ఆఫీస్ మీటింగ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, ఇతర వర్చువల్ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం కలిగింది. దీంతో చాలామంది ఇతర ప్రత్యామ్నాయ ప్లాట్‌ఫామ్‌ల వైపు చూడాల్సి వచ్చింది.

## రవి సినిమాలు పైరసీ చేయలేదు

### ఐబొమ్మ కేసులో కొత్త ట్విస్ట్!

### విచారణలో కీలక విషయాలు వెల్లడి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలుగు సినీ పరిశ్రమ ఆర్థిక మూలాలను దెబ్బకొట్టి పైరసీ వెబ్ సైట్ ఐబొమ్మ కేసులో విచారణ వేగంగా కొనసాగుతోంది. ఐదురోజుల పోలీసు కస్టడీలో సైతం నిందితుడు రవి వద్ద నుంచి కీలక సమాచారాన్ని తెలంగాణ పోలీసులు రాబట్టారు. మరి కొన్ని విషయాల్లో ఇంకా క్లారిటీ రావాల్సిన అవసరం ఉంది. తాజా మరో వారం రోజులపాటు పోలీసు కస్టడీ కోరుతూ నాంపల్లికోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉంటే కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగు చూస్తోంది. తాజాగా నిందితుడు రవి ఏ సినిమాలు పైరసీ చేయలేదంటూ మరో బాంబు పేల్చారు పోలీసులు. ఐబొమ్మ, బప్పం పైరసీ వెబ్ సైట్‌ల ద్వారా చట్టవిరుద్ధంగా సినిమాలను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉంచడంతోపాటు, ఆయా వెబ్ సైట్ల ద్వారా గేమింగ్ యాప్‌లు, బెట్టింగ్ యాప్‌లు ప్రమోట్ చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించిన మాట వాస్తవమేనని, కానీ అప్పుడే విడుదలైన కొత్త సినిమాలను పైరసీ చేయడంలో ఐబొమ్మ వెబ్ సైట్ నిర్వాహకుడు రవికి ఎటువంటి ప్రమేయం లేదని తేల్చినట్లు సమాచారం. మూవీ రూల్స్ , తమిళ్ ఎంవీ ద్వారా పైరసీ సినిమాలను కొనుగోలు మాత్రమే రవి చేసేవాడని, అలా కొనుగోలు చేసిన కొత్త సినిమాలు క్వాలిటీ తక్కువగా ఉండేవని, అలా పూర్ క్వాలిటీతో కొన్న పైరసీ సినిమాలను టెక్నాలజీ ఉపయోగించి, హెచ్ డీ క్వాలిటీలోకి మార్చి  ఐబొమ్మ, బప్పం వెబ్ సైట్‌లో పోస్ట్ చేసేవాడని తేల్చారు. దీంతో సినిమా పైరసీ కేసుల నుంచి ఐబొమ్మ రవికి కాస్త ఊరట లభించినట్లయ్యింది. కానీ గేమింగ్ యాప్‌లు ప్రమోట్ చేయడం, బెట్టింగ్ యాప్ లను తన వెబ్ సైట్ ల ద్వారా ప్రమోట్ చేయడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించడంతో రవి అడ్డంగా బుక్కైనట్లయ్యింది. ఐబొమ్మ రవి పోలీసులకు చిక్కడానికి కారణం తన గొయ్యి తానే తవ్వుకోవడం. తన డొమైన్‌ను తన సొంత అడ్రస్, ఈమెయిల్ ఐడీ, క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేయడమే రవి ఈజీగా ఖాకీలకు చిక్కేలా చేసింది. మొదట ఎన్‌జలా అనే కంపెనీ ద్వారా డొమైన్ రిజిస్ట్రేషన్ చేసిన రవి, ఐపీ వాల్యూమ్ అనే కంపెనీ ద్వారా హోస్టింగ్ వ్యవహారాలు మ్యానేజ్ చేసేవాడు. కంటెంట్ మ్యానేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఈ మొత్తం వ్యవస్థను నడిపించేందుకు ఔట్ సోర్సింగ్ టీమ్ ఏర్పాటు చేసినట్లుగా నిర్ధారించారు. ఇలా వీళ్లెవరికీ రవితో సంబంధాలు లేవు. ఎవరెవరు, ఎక్కడి నుంచి ఎవరి కోసం పని చేస్తున్నారో తెలియకుండా ఈ మొత్తం వ్యవహారం నడిపించాడు. ఐబొమ్మ వెబ్ సైట్‌లోకి వెళ్లి సినిమా లింక్‌పై క్లిక్ చేయగానే వెంటనే యూజర్స్ ను గేమింగ్ యాప్, బెట్టింగ్ యాప్‌లకు రీడైరెక్ట్ చేసేలా బప్పం, ఐబొమ్మ పైరసీ వెబ్ సైట్లను డిజైన్ చేశాడు. అలా యూజర్ ఎంగేజ్మెంట్ ఆధారంగా బెట్టింగ్, గేమింగ్ యాప్ కంపెనీలు రవికి డబ్బులు చెల్లించేవి. లక్ష వ్యూవర్స్‌కు ఇంత మొత్తంలో డబ్బు చెల్లించేలా ముందుగానే మాట్లడుకునేవాడు. అలా ఆయా కంపెనీల నుంచి వచ్చిన డబ్బును ఇండియాలో తన బ్యాంక్ అకౌంట్‌కు మళ్లించేవాడు. అలా వచ్చిన డబ్బును వచ్చినట్లు మంచినీళ్లలా విదేశీ పర్యటనల కోసం ఖర్చు చేసేవాడట. ఇలా పైరసీ సినిమాలు మాత్రమే కొనలేదుకానీ, మిగతా చట్టవిరుద్ధమైన గేమింగ్ యాప్ ప్రమోషన్‌లతో కోట్లు దండుకోవడం నిందితుడి కొంపముంచింది.

## భయాన్ని బలహీనపరుస్తున్నారు

### పదేపదే రాయితీలు ఇవ్వడమేంటి?

### రాయితీలు ఇవ్వడం సరికాదు

### ట్రాఫిక్ క్రమశిక్షణరాహిత్యాన్ని పెంచుతుంది

### ట్రాఫిక్ చలాన్ల డిస్కౌంట్లపై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం ఈ మధ్య వాహనాల రకాన్ని బట్టి.. 75 నుంచి 25 శాతం వరకు డిస్కౌంట్లు ఇస్తున్న విషయం తెలిసిందే. పేరుకుపోయిన పెండింగ్ చలాన్ల బకాయిలను రికవరీ చేసుకునేందుకు.. ప్రభుత్వం అప్పుడప్పుడు డిస్కౌంట్లు ఇస్తుంటుంది. ఇలా డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చట్టపరమైన పరిణామాల పట్ల ప్రజల్లో ఉన్న భయం, గౌరవం బలహీనపడతాయని హైకోర్టు వ్యాఖ్యానించింది. ముఖ్యంగా.. రాయితీలు ట్రాఫిక్ క్రమశిక్షణారాహిత్యాన్ని మరింత పెంచుతాయని, ప్రజలు నిబంధనలను ఉల్లంఘించినా ఏదో ఒక దశలో రాయితీ లభిస్తుందనే భావన పెరిగే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ–చలానా వ్యవస్థలో మార్పులు చేసి, ఉల్లంఘన వివరాలను స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించింది. ఇంటిగ్రేటెడ్ ఈ–చలానా వ్యవస్థను సవాల్ చేస్తూ హైదరాబాద్ తార్నాకకు చెందిన వి. రాఘవేంద్రచారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ విచారించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదిస్తూ.. ట్రిపుల్ రైడింగ్‌కు 1988 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 128 రెడ్‌విత్ 177 ప్రకారం.. రూ. 100 నుంచి రూ. 300 మాత్రమే జరిమానా విధించాలి. కానీ దీనికి విరుద్ధంగా 2019 నిబంధన ప్రకారం.. రూ. 1000 విధిస్తున్నారని.. ఇది చెల్లదని వాదించారు. 2019లో సవరణ నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం అన్వయించుకోకపోవడంతో.. 1988 నిబంధనల ప్రకారమే చలానా జారీచేయాల్సి ఉందన్నారు ప్రభుత్వ న్యాయవాది మహేశ్ రాజె తమ వాదనలు వినిపించారు. మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 200 కింద ట్రాఫిక్ ఉల్లంఘనలనేవి జరిమానా విధించదగ్గ నేరాలని తెలిపారు. అందుకు సంబంధించిన జరిమానాల వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం 2007 జీవో 54 జారీ చేసిందని హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వం జరిమానాను పెంచుతూ 2011లో ఉత్తర్వులు జారీ చేసిందని.. ప్రస్తుత చలానా వ్యవస్థలో నిబంధనలన్నీ పొందుపర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. ట్రాఫిక్ ఉల్లంఘన జరిగినప్పుడు అది ఏ చట్టంలోని ఏ సెక్షన్ కింద ఉల్లంఘనగా పరిగణించబడిందనే వివరాలను చలానా జారీ సమయంలో స్పష్టంగా పొందుపరచగలిగే వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలు, వ్యవస్థ అభివృద్ధి ఏ దశలో ఉందో సమగ్ర నివేదికను డిసెంబర్ 9వ తేదీలోగా సమర్పించాలని హైకోర్టు హోంశాఖను ఆదేశించింది. ఈ సాంకేతిక మెరుగుదల కేంద్ర మోటారు వాహన నిబంధన 167 ప్రకారం తప్పనిసరి అని న్యాయమూర్తి గుర్తు చేశారు.

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

### కేంద్ర కేబినెట్ సంచలన నిర్ణయం

### అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు

### 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం

### రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్

### కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన–భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర–గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్–కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్  పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన–భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. ఈ నిర్ణయం భారతదేశాన్ని స్వావలంబన చేస్తుంది. గుజరాత్ యాత్రికులకు కూడా కేంద్రం శుభవార్త తెలిపింది. ఓఖా నుండి కనాలస్ రైల్వే లైన్‌ను డబుల్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ. 1,457 కోట్లు ఖర్చవుతుంది. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

# అవినీతి అనకొండ సిఎం రేవంత్

### మున్సిపాలిటీల విలీనం దారుణం

### మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

వరంగల్, అక్షరకలం ప్రతినిధి



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నదమ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ‘మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది’ అన్నారు. ‘ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది’ అన్నారు. ‘హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకువచ్చారు. పరిశ్రమలకు కేటాయించిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూములిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకాలి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరాబాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి, అపార్ట్‌మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకోవడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు’ అని ఆరోపించారు.





‘హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదాహరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూములను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి ‘అవినీతి అనకొండ’ అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమిటంటే..రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు’ అంటూ ధ్వజమెత్తారు.



## 20 నెలల క్రితమే ముగిసిన కాలపరిమితి

**హైదరాబాద్,**

2024 ఫిబ్రవరి ఒకటితో పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. రాజ్యాంగంలోని 243(3) (ఏ) ఆర్టికల్ ప్రకారం పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీ కాలం ముగిసేలోపే నిర్వహించాల్సి ఉంటుంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 14(2) ప్రకారం.. పంచాయతీ పాలకవర్గ పదవీకాలం ముగియడానికి మూడు నెలల్లోగా ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేస్తున్నది. పాలకవర్గాల గడువు పూర్తి కావడంతో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించేందుకు కావాల్సిన ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల సంఘంగతేడాది డిసెంబర్ 14న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసింది. కానీ, ఆచరణలో మాత్రం ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించింది. బీసీ రిజర్వేషన్లు, తదితర అంశాలను సాకుగా చూపి.. పంచాయతీ ఎన్నికల నిర్వహణను ఆలస్యం చేస్తూ వచ్చింది. అయితే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం సాధ్యం కాదని భావించి, తాజాగా పంచాయతీ ఎన్నిలకు పచ్చజెండా ఊపడంతో దాదాపు 20 నెలల తర్వాత ఎన్నికలు జరుగుతున్నాయి.

## నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి

### వ్యూహాలు పన్నుతున్న ప్రధాన పార్టీ నేతలు

**నిజామాబాద్,**

ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో హడావిడి మొదలయ్యింది. ప్రధాన ప్రతిపక్షం ఇందుకు వ్యూహాలు పన్నుతోంది. అలాగే అధికార కాంగ్రెస్ పట్టుకోసం ప్రయత్నిస్తోంది. బిజెపి కూడా తన పట్టును నిలుపుకునేందుకు సిద్దంగా ఉంది. మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ఇప్పటికే కార్యక్షేత్రంలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి ప్రభుత్వ సలహాదరు సుదర్శన్ రెడ్డి, మరో సలహాదరు షబ్బీర్ అలీలకు ఇద పరీక్ష. ఇక బిజెపి ఎంపి అరవింద్ కూడా తమ పార్టీ కోసం ఎమ్మెల్యేలను కలుపుకుని ముందుకు సాగనున్నారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ నిర్వహించ నుండడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నం అయ్యారు. గంట విరామం తర్వాత మధ్యాహ్న 2గంటల నుంచి కౌంటింగ్ పక్రియ షురూ అవుతుంది. గతంలోనే ఓ మారు నోటిఫికేషన్ రావడంతో అప్పటికే అధికారులు సిద్దంగా ఉన్నారు. ఇప్పుడు అదే విధానంతో ముందుకు సాగనున్నారు. నిజామాబాద్ జిల్లాలో 545 పంచాయితీలు, 5022 వార్డులు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలో 532పంచాయితీలు, 4656 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం బుదవారం మొదలు అయ్యింది. రెండో విడత నవంబర్ 30న, 3వ విడత నామినేషన్ల పర్వం డిసెంబర్ 3న ప్రారంభం కానుంది. తొలి విడతకు, రెండో విడతకు మధ్య రెండు రోజుల సమయం ఉంటుంది. రెండో విడతకు మూడో విడతకు మధ్య కూడా రెండు రోజుల సమయాన్ని ఇచ్చింది. నామినేషన్ల పక్రియ ప్రారంభం నుంచి పోలింగ్, కౌంటింగ్ ముగింపునకు మధ్య 14 రోజుల సమయాన్ని ఎన్నికల సంఘం ఇచ్చింది. నిజామాబాద్ జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉండగా మూడు విడతల్లో ఒక్కో విడుత ఎన్నికల్లో చేర్చారు. మొదటి విడుతలో బోధన్ డివిజన్ పరిధిలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పొతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాలున్నాయి. రెండో విడతలో నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి, మాక్లూర్, మోపాల్, నిజామాబాద్ రూరల్, సిరికొండ, జక్రాన్‌పల్లి మండలాలు పేర్కొన్నారు. మూడో విడుతలో ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆర్మూర్, ఆలూర్, బాల్కొండ, భీంగల్, డొంకేశ్వర్, కమ్మర్‌పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట, వేల్పూర్, ఏర్గట్ల మండలాలున్నాయి. కామారెడ్డి జిల్లాలో మొత్తం మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. ఇందులో మొదటి విడుతలో కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భిక్కనూర్, బీబీపేట, దోమకొండ, కామారెడ్డి, మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వాయి మండలాలకు పోలిం గ్ ఉంటుంది. రెండో విడుతలో బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగంపేట, నాగిరెడ్డిపేట, గాం ధారి, ఎల్లారెడ్డి, మహ్మద్‌నగర్, నిజాంసాగర్, పిట్లం మండలాలకు ఎన్నికలు ఉంటాయి. మూడో విడుతలో ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలోని బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లాబాద్, పెద్దకొడప్‌గల్ మండలాలు ఉన్నాయి.

## రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేత

### కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల సంఘం ఆదేశాలు

### మిగతా గ్రామాల్లో మొదలైన సర్పంచ్ హడావిడి

**కరీంనగర్,**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాంచంద్రాపూర్, కుర్మపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు నిలిపివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. రాంచంద్రాపూర్‌కు అనుబంధంగా ఉన్న కుర్మపల్లి కొత్త పంచాయతీగా ఏర్పాటు కాగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారని రాంచంద్రాపూర్ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల సంఘం ఈ రెండు గ్రామాల్లో ఎన్నికలు నిలిపివేసింది. జిల్లాల వారీగా మూడు విడుతల్లో జరిగే మండలాలు కరీంనగర్ జిల్లాలో మొదటి విడుత గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ ఉన్నాయి. రెండో విడుతలో చిగురుమామిడి, తిమ్మాపూర్, గన్నేరువరం, మానకొండూర్, శంకరపట్నం, మూడో విడుత వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట, హుస్నాబాద్, సైదాపూర్(వీ) ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలో ÷రిదటి విడుత మేడిపల్లి, భీమారం, కథలాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ ఉన్నాయి. రెండో విడుతలో జగిత్యాల అర్బన్, జగిత్యాల రూరల్, సారంగాపూర్, రాయికల్, బీర్పూర్, మల్యాల, కొడిమ్యాల ఉన్నాయి. మూడో విడుతలో ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, గొల్లపల్లి, పెగడపల్లి ఉన్నాయి. పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుత మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, కాల్వశ్రీరాంపూర్ ఉన్నాయి. రెండో విడుతలో పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం, జూలపల్లి, మూడో విడుతలో సుల్తానాబాద్, ఎలిగేడు, పెద్దపల్లి, ఓదెల ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి విడతలో రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ, కోనరావుపేట,చందుర్తి, రెండో విడతలో బోయినపల్లి, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మూడో విడుత గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట ఉన్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థుల సందడి మొదలయ్యింది. బుధవారం నామినేషన్లు మొదలు కావడంతో తొలిదశ గ్రామాల్లో హడావిడి కనిపించింది.

## సంక్రాంతి వరకు ఆప్కో వస్త్రాలపై రిబేటు

**అమరావతి,**

రాష్ట్ర ప్రజలకు ఆప్కో షోరూమ్‌లలో చేనేత వస్త్రాలపై 40 శాతం రాయితీని సంక్రాంతి వరకూ అమలు చేయనున్నట్లు చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. దసరా, దీపావళి పండగల నేపథ్యంలో ప్రవేశపెట్టిన రాయితీని ప్రజలు, వినియోగదారుల నుంచి వచ్చిన స్పందన నేపథ్యంలో సక్రాంతి వరకూ కొనసాగించాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయితీ అమ్మకాలతో ప్రజలకు చేనేత వస్త్రాలను మరింత చేరువ చేసే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే వస్త్రాల విక్రయాల పెరుగుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసాతో కూడిన ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాయితీ ఇవ్వడానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా ఆప్కో షోరూమ్‌లలో రోజుకు సరాసరి రూ.3 లక్షలు చొప్పున విక్రయాలు జరిగేవని, రాయితీ ఇవ్వడంతో ప్రస్తుతం రూ.9 లక్షలకు పెరిగినట్లు మంత్రి పేర్కొన్నారు.

# శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు అగ్నిప్రమాదం

## అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్,**

శాలిబండ గోమతి ఎలక్ట్రానిక్స్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై మొగల్‌పురా పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ సంచలన విషయాలు బయటపెట్టారు. రాత్రి 10:30 గంటలకు ఏదో పెద్ద బ్లాస్ట్ అయినట్టుగా ఒక్కసారిగా శబ్దం వినిపించిందని.. శబ్దం రావడంతో తన కారు పల్టీ కొట్టిందని తెలిపారు. కారుకు సంబంధించిన గ్లాస్ మొత్తం కూడా ధ్వంసం అయిపోయిందన్నారు. కార్‌లో తాను ఒక్కడినే ఉన్నానని.. కార్ ముందు అద్దాలను పగలగొట్టి బయటపడినట్లు తెలిపారు. కారు నుంచి బయటకు వచ్చిన వెంటనే పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. కారులో సీఎన్జీ సిలిండర్ ఏమి పేలలేదని స్పష్టం చేశారు. ఎవరెస్ట్ ఫ్లీట్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ పేరుతో ఉబర్ డ్రైవర్‌గా ఉబర్ నడుపుతున్నట్లు వెల్లడించారు. చార్మినార్ దగ్గర ప్యాసింజర్స్‌ను డ్రాప్ చేశానని... మరో పికప్ శాలిబండ సైడ్ పడిందని అందుకే అక్కడికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో గోమతి ఎలక్ట్రానిక్ షాప్ దగ్గర భారీ శబ్దం వచ్చిందని.. ఎలా వచ్చిందో తెలియదని.. వెంటనే తన కారు కూడా బోల్తా పడిందని డ్రైవర్ మణికంఠ పేర్కొన్నారు. అయితే.. ప్రమాదంపై డ్రైవర్ కొత్త అంశం చెప్పడంతో షాప్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం చోటు చేసుకుందా అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అసలు ప్రమాదంపై ఎలాంటి క్లారిటీ లేని పరిస్థితి. దీంతో అన్ని కోణాల్లోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు



**విజయవాడ,**

మార్కెట్లో బంగారం ధర మరోమారు బాగానే పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాములకు రూ.1,27,050కి చేరుకుంది. అదేవిధంగా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,16,460 గాను, 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ. 95, 290 గా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర పెరిగి.. 1,67,100 లుగా ఉంది. ఇటీవల లక్షా 30 వేల మార్క్ దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పెరుగుతున్నాయి. ఈ ఉదయం 7 గంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050 ఉంది. 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,16,460 ఉంది. వెండి కిలో ధర రూ.1,74,100గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో బంగారం 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.1,27,050. 22 క్యారెట్ల ధర రూ.1,16,460. కిలో వెండి ధర రూ.1,74,100గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,27,050, 22 క్యారెట్లు రూ.1,16,460. వెండి కిలో ధర రూ.1,67,100

## రైతులు మిశ్రమ పంటలపై దృష్టి పెట్టాలి

**కర్నూలు,**

ప్రకృతి వ్యవసాయంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి, అధిక దిగుబడులు పొందాలని పత్తికొండ ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్ అన్నారు. పత్తికొండ మండల పరిధిలోని హోసూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని లబ్ది గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఖరీఫ్, రబీ సీజన్ లో కొర్ర, సజ్జ, మినుములు, చిరుధాన్యాలు మిశ్రమ పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు తెలియజేశారు. రైతులు సాగుచేసిన పంటలపై సూచనలు సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రియాజ్ భాష, శ్రీనాథ్, రైతు సేవా సిబ్బంది మాబు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌కు చెవిరెడ్డి తరలింపు

**విజయవాడ,**

మద్యం కుంభకోణం కేసులో ఏ38గా ఉన్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జైలు అధికారులు చికిత్స కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ముందుగా ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అయితే రెండు రోజులుగా తన కాళ్లు వాపు వస్తున్నాయని, వెరికోస్ వీయిన్స్ ఉందని జైలు అధికారులతో చెవిరెడ్డి చెప్పారు. వాస్కులర్ సర్జన్‌కు చూపించాలని కోరడంతో సాధారణ పరీక్షల నిమిత్తం ఆయన్ను నిన్న విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం.. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తూ సూపరింటెండెంట్ ఎయిమ్స్‌కు లేఖ రాశారు. ఎయిమ్స్ నుంచి అధికారిక అనుమతి రావడంతో ఇవాళ ఉదయం విజయవాడ జైలు నుంచి చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే వీలుంది.

## ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం

### డ్రైవర్ సజీవదహనం!

**హైదరాబాద్,**

హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై కారు ప్రమాదం జరిగింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనమయ్యాడు. కారు శామీర్‌పేట నుంచి ఘట్‌కేసర్ వైపు వెళ్తుంగా ప్రమాదం జరిగింది. శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డుపై కారు దగ్ధమైన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకొచ్చాయి. డ్రైవర్ హీటర్ ఆన్ చేసుకుని పడుకోవడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. హీటర్ ఎక్కువసేపు ఆన్‌లో ఉండటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని%ొ% డ్రైవర్ నిద్రలేచి డోర్లు ఓపెన్ చేసేందుకు ప్రయత్నించినా అవి తెరుచుకోకపోవడంతో సజీవదహనం అయ్యాడని చెబుతున్నారు పోలీసులు. శామీర్‌పేట నుంచి కీసర వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. మంటల్లో సజీవ దహనమైన డ్రైవర్ హనుమకొండ ప్రాంతానికి చెందిన దుర్గాప్రసాద్‌గా పోలీసులు గుర్తించారు.

## 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

### ఉగాదిలోగా మరో అయిదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం

### మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి

**అమరావతి,**

16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి చేసినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మరో అయిదు లక్షల ఇళ్లు ఉగాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంత వరకు ప్రారంభం కాని ఇళ్లు 3 లక్షల 30 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. 15.59 లక్షల ఇళ్లు ఈ అయిదేళ్ళలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు.గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని కూడా వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేందుకు కామన్ వాల్‌తో కలిపి కట్టుకోవడానికి జీవో ఇస్తామన్నారు.8 లక్షల ఇళ్లు శాంక్షన్ అయితే 30 శాతం మాత్రమే పూర్తి చేశారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే స్కీంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకున్న రాక్రీట్ నిర్మాణ సంస్థ.. స్కీంకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. 47 వేల 850 ఇళ్లు తీసుకుని నిర్మిస్తామని చెప్పి ఎక్కడా పూర్తి చేయలేదన్నారు. 80 కోట్ల రూపాయలు అవకతవకలు చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. రాక్రీట్ సంస్థపై క్రిమినల్, సివిల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికైనా ఆప్షన్ 3లో పేమెంట్ కింద చివరి దశలో ఉన్న నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

## అత్తింటి వేధింపులకు అల్లుడు బలి..!

**హైదరాబాద్,**

భార్య కాపురానికి రాకపోవడంతో పాటు అత్తింటి నుంచి వేధింపులు ఎదురవడంతో%ొ% ఆత్మ హత్యాయత్నానికి ప్రయత్నించిన అల్లుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది..బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన హరిప్రసాద్ (32)కు జగిత్యాల జిల్లా మెట్పల్లికి చెందిన పూజతో సుమారు మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కూతురు ఉంది. అయితే వివాహం అయినప్పటినుంచి వేరు కాపురం పెట్టాలని భార్య, అత్తమామలు హరి ప్రసాద్‌పై ఒత్తిడి తెచ్చారు. కాగా ఈ విషయంలో దంపతులిద్దరి మధ్య గొడవలు కావడంతో, తరచూ కూతురును తీసుకొని పూజ తన పుట్టింటికి వెళ్లిపోయేది. ఈ క్రమంలోనే ఈ నెల 2న పెద్దల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా .. అక్కడ అందరి ముందు తన కుమారుడిని దుర్భాషలాడి, విషం తాగి ఆత్మహత్య చేసుకోవాలని తన కుమారుడ్ని రెచ్చగొట్టారని హరిప్రసాద్ తల్లితండ్రులు ఆరోపిస్తున్నారు. పంచాయితీ అనంతరం పూజ కుమార్తెను తీసుకుని వెల్దుర్తిలో నివాసముంటున్న తల్లిదండ్రుల వద్దకు వెళ్లింది. ఈ క్ర మంలో హరిప్రసాద్ ఈ నెల 18న వెల్దుర్తిలోని అత్తారింటిముందు పురుగులమందు తాగాడు. చుట్టుపక్కల వారి సాయంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తన కుమారుడి మృతికి అతని భార్య పూజ, అత్తమామలు వరలక్ష్మి, కిషన్లతో పాటు బంధువులు రామాంజనేయులు, కిరణ్, శ్రీవాణిలు కారణమంటూ మృతుడి తండ్రి మల్లేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## చేతేశ్వర్ పుజారా కుటుంబంలో తీవ్ర విషాదం

**న్యూఢిల్లీ,**

భారత మాజీ క్రికెటర్ చతేశ్వర్ పుజారా బావమరిది జీత్ రసిక్‌భాయ్ పబారి బుధవారం తన రాజ్‌కోట్ నివాసంలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లోని వేలాడుతూ కనిపించిన జిత్‌ను చూసిన కుటుంబ సభ్యులు వెంటనే అతన్ని స్థానిక హాస్పిటల్‌కు తరలించినట్టు తెలుస్తోంది. కానీ అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించినట్టు సమాచారం. ఇక విషయం తెలుసుకున్న మాలవీయనగర్ పోలీసు బృందం వెంటనే ఘటనా స్థలానికి చేరకుంది. అతని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్‌మార్టం తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే గత కొన్ని రోజులుగా జీత్ డిప్రెషన్‌లో ఉన్నాడని పోలీసులు తెలుసుకున్నారు. ఇందుకు కారణంగా సరిగ్గా ఎడాది క్రితం అతనిపై ఒక అత్యాచారం కేసు నమోదు కావడమే కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల ప్రకారం.. నవంబర్ 26, 2024న, జీత్ మాజీ కాబోయే భార్య మాల్వియా నగర్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై అత్యాచారం కేసు పెట్టింది. వివాహం పేరుతో జీత్ బలవంతంగా తనతో శారీరక సంబంధాలు పెట్టుకున్నాడని ఫిర్యాదులో ఆరోపించింది. ఈ కారణంగానే తను గత కొన్ని రోజులుగా డిప్రెషన్లో ఉన్నారని.. సరిగ్గా ఈ కేసు నమోదైన తేదీలే అతన్ని ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఆత్మహత్య వెనుక ఉన్న ఖచ్చితమైన కారణం పోస్ట్ మార్టం నివేదిక, తదుపరి విచారణ తర్వాత మాత్రమే చెప్పగలమని పోలీసులు చెబుతున్నారు. ఈ కేసుపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని.. పోలీసులు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా తన తమ్ముడి మరణంపై పుజారా భార్య, ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు.

కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్ధం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్ధితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్ధతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్ధం అయ్యారు. మొత్తంగా ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం–2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో–46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ




ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్దతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే–2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే–2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ఉజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పుడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

# ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణ మహోత్సవం



నకిరేకల్ నియోజకవర్గం బీ అక్షర కలం, (నవంబర్ 26)

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో బుధవారం రోజున శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాల కోసం ప్రత్యేక సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం చెరువుగట్టులో ఈ కళ్యాణం నిర్వహిస్తున్నామని తెలియజేశారు స్వామివారి కల్యాణ అనంతరం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కళ్యాణ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలదారులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



అక్షరకలం – నల్గొండ టౌన్

దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం నల్గొండ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన మాల మహానాడు సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రేకల సైదులు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంద యాదగిరి, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి 76 సంవత్సరాలు పూర్తన సందర్భంగా ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగ పలాలు ప్రజలందరికీ అందేలా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొజ్జ నాగరాజు, శ్రీను, రాములు, కవితలు, పాల్గొన్నారు.

# ఆవడం కాంప్లెక్స్ కన్వీనర్, కో కన్వీనర్ ఏకగ్రీవ ఎన్నిక




అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26:

జిల్లాలోని నెన్నెల మండలంలోని పాఠశాల కాంప్లెక్స్ ఆవడం కు కన్వీనర్, కో కన్వీనర్ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆవడం పాఠశాల కాంప్లెక్స్ కన్వీనర్ గా క్యాతం కమల ఎస్ జి టీచర్, యుపిఎస్ జెండా వెంకటాపూర్ కో కన్వీనర్ గా కారుకూరి రజిత ఎస్ జి టీచర్ ప్రాథమిక పాఠశాల, గుడిపేట్ లను ఎన్నుకున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయింపు శ్రీనివాసరావు, బగ్గని రవి కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెన్నెల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణ, నిర్మల, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేందర్, జిల్లా మీడియా కన్వీనర్ మోకెనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

### వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ

### అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్

హైదరాబాద్,

తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూ్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=రా)సెంటర్ అని తెలిపారు. రూ. 1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్‌ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్‌ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్‌ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల







పారిశ్రామిక విధానం, ఎమ్‌ఎస్‌ఎమ్‌ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ ఎమ్‌ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ. 30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు. 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 – గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు–హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికి అందిచడమే

### రాజ్యాంగ మౌలిక లక్ష్యం

### టీజేఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ

హైదరాబాద్: నవంబర్ 26,( అక్షర కలం న్యూస్)

సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికి సమానంగా అందిచడమే రాజ్యాంగ మౌలిక లక్ష్యం అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం నాడు



టిజేఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విశ్వ దార్శికుడు బాబా సాహెబ్ అంబేద్కర్ కు పార్టీ నాయకులందరు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రపంచ లోని అనేక దేశాలలో రచించిన రాజ్యాంగం కన్నా భారత రాజ్యాంగమే గొప్పదని ,ప్రపంచ దేశాలు సహితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఏంతో గొప్పగా ప్రశంసిస్తున్నారని గుర్తుచేశారు. దేశం లోని కొన్ని దుష్ట శక్తులు రాజ్యాంగాన్ని మార్చే విధంగా కుట్రలు పన్నుతున్నారని, అలాంటి వారి నుండి రాజ్యాంగాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి భాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి, రహుఫ్ నాగిరెడ్డి, గోవింద్ ఇలియాస్, ప్రముఖ కార్మిక సంఘాల నాయకుడు ప్రవీణ్ జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

అమరావతి

ఐదు బీసీ కులాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భట్రాజు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా వెంకటేశ్వరరాజు, పెరిక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా వీరభద్రరావు, షేక్ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా షేక్ ముక్తార్, కుర్ని–కరికాల భక్తుల సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా మినప్ప, రెడ్డిక సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా శంకర్‌రెడ్డిని నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆయా కార్పొరేషన్ల ఛైర్మన్లు రెండేళ్లపాటు పదవిలో కొనసాగుతారని వెల్లడించింది. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

# నేనూ కాలుష్య బాధితుడినే

### ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుడంతో.. తానూ బాధితుడినేనని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గంటపాటు వాకింగ్‌కు వెళ్లడంతో తనకు శ్వాస సంబంధిత సమస్యలు ఎదురైనట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విచారణలను వర్చువల్ మోడ్ కు మార్చడానికి బార్ అసోసియేషన్ అంగీకరిస్తే.. కోర్టు ఏకరీతి నియమాన్ని రూపొందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత రెండు వారాలుగా వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ)లు దారుణంగా పడిపోతుండడం.. తీవ్ర కాలుష్యం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుండడంతో 60 ఏళ్లు పైబడిన న్యాయవాదులు వ్యక్తిగతంగా కోర్టుకు రావడానికి బదులుగా వర్చువల్ విధానంలో విచారణకు హాజరు కావడానికి అనుమతించాలని సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది విజ్ఞప్తి చేశారు. మరో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సైతం రాకేష్ ద్వివేది వ్యాఖ్యలతో ఏకీభవించారు. 60 ఏళ్ల వయసులో తాము వాయు కాలుష్యంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ.. తాను కూడా ఇబ్బంది పడుతున్నానన్నారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లతో ధర్మాసనం రెండు వారాల క్రితమే ఢిల్లీ కాలుష్యంపై న్యాయవాదులను హెచ్చరించింది. పరిస్థితులు తీవ్రంగా ఉన్నప్పుడు న్యాయవాదులు స్వయంగా కోర్టుకు హాజరు కానవసరం లేదని.. వర్చువల్ హియరింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని లాయర్లకు సూచించింది. ఈ విషయంపై ప్రధాన న్యాయమూర్తితో చర్చిస్తామని తెలిపింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ తీవ్రంగా పడిపోతుండడంతో పర్యావరణ శాఖ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో విధులకు హాజరయ్యే సిబ్బందిలో 50శాతం మంది ఇంటి నుంచే పనిచేయాలని, మిగిలిన సగం మంది మాత్రమే కార్యాలయాలకు రావాలని ఆదేశించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం–1986లోని సెక్షన్ 5 నిబంధన ప్రకారం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపింది. నగరంలో వాహనాల రాకపోకలను తగ్గించే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 50శాతం మందికి 'వర్క్ ఫ్రం హోం' నిబంధనను అన్ని సంస్థలూ పాటించాల్సిందేనని స్పష్టం చేసింది.

# జనాభా లెక్కలకు భిన్నంగా రిజర్వేషన్లు

### హైకోర్టులో కేసు దాఖలు

హైదరాబాద్,

: తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నగారా మోగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ రిజర్వేషన్లపై పలువురు గ్రామస్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. బీసీ జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కేటాయించలేదంటూ ఒకరు పిటిషన్ వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ తిమ్మనోనిపల్లి రిజర్వేషన్లపై మరో పిటిషన్ దాఖలైంది. వార్డులన్నింటిని ఎస్సీ, ఎస్టీలకే కేటాయించారంటూ ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీల కంటే బీసీల జనాభా అధికంగా ఉందంటూ ఇంకో పిటిషనర్ ఆరోపించారు. సంగారెడ్డి జిల్లాలో పలు గ్రామాల్లో సరైన రిజర్వేషన్ల పాటించడం లేదంటూ ఆంథోల్ మండలం రామసానిపల్లికి చెందిన మాజీ సర్పంచు ఆగమయ్య పిటిషన్ దాఖలు చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## భారత రాజ్యాంగం తోనే ప్రజలకు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ

ప్రభుత్వ వైద్యాధికారి మానస, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్



**అక్షర కలం, మందమర్రి నవంబర్ 26:**

భారత రాజ్యాంగం తోనే ప్రజలకు న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ లభిస్తాయని ప్రభుత్వ వైద్యాధికారి మానస, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి పాత బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వైద్యాధికారి డా, మానస హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి మానస, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పొందుపరచబడ్డాయని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించేలా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత సూత్రాలను పటిష్టం చేస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ చేసిన కృషిని స్మరించుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. పౌరులు తమ పౌర బాధ్యతలను, రాజ్యాంగం అందించిన హక్కులను గుర్తించేందుకు ఒక రిమైండర్‌గా పనిచేస్తుందని, రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1947లో ముసాయిదా కమిటీ ఏర్పడిందని, ఇందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షుడిగా ఉన్నారని, ఏడుగురు సభ్యులతో కూడి ఈ కమిటీ రాజ్యాంగ తుది ప్రతిని రూపొందించిందని తెలిపారు. రెండు సంవత్సరాల వ్యవధిలో కమిటీ 11 సమావేశాలలో నిశితంగా చర్చలు జరిపిందని, వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను, అభ్యంతరాలను సైతం స్వీకరించిందని, రాజ్యాంగ రచన పూర్తి కావడానికి మొత్తం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని అన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిందని, ఆ తర్వాత 1950 జనవరి 26న భారత రాజ్యాంగం సంపూర్ణంగా అమలులోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమం ను నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపులను అరికట్టే వారికి ఓటు వేయండి : కూనురు సంజయ్ దాస్ గౌడ్

**చిట్యాల: అక్షర కలం, ( నవంబర్ 26 )**



ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు గ్రామ అభివృద్ధితోపాటు గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల మూసివేసి గ్రామీణ ప్రాంతాల్లో మద్యపాన నిషేధాన్ని చేస్తామన్న సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు ఓటు వేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ చిట్యాల మండలంలోని పలు గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామంలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ దుకాణాల వల్ల కుటుంబాలు దెబ్బతింటున్నాయి, యువత చెడు మార్గాల బారిన పడుతున్నారు, సమాజంలో అనేక అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం కోసం బెల్ట్ షాపులను మూసివేయించిన ఏకైక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అన్ని రాజకీయ పార్టీల నేతలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం శాంతి, భద్రత, అభివృద్ధి కోరుకుంటోంది. ఈ లక్ష్యాలను సాధించడానికి బెల్ట్ షాపుల నిర్మూలన మొదటి అడుగు. సమాజం కోసం పని చేయాలనే నిబద్ధత ఉన్న, గ్రామాన్ని మద్యం సమస్యల నుంచి విముక్తి చేయాలనుకునే అభ్యర్థులను ప్రజలు ముందుకు తీసుకురావాలి కోరారు. గ్రామ అభివృద్ధికి, యువత భవిష్యత్తుకి, కుటుంబాల రక్షణకి బెల్ట్ షాపులను మూసివేస్తామని హామీ ఇచ్చిన అభ్యర్థులకే ఓటు వేయండి అని సంజయ్ దాస్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**వలిగొండ నవంబర్ 26 అక్షరకలం:**

వలిగొండ మండల మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డిల మనువారాలు "తార"మొదటి జన్మదిన వేడుకలు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఐరా కన్వెన్షన్ హాల్లో మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్




రెడ్డి,హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.అదేవిధంగా ఈ జన్మదిన వేడుకలకు అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,పోత్నాక్ ప్రమోద్ కుమార్,కుసుబా శ్రీనివాస్ పంతులు,గోలి పింగల్ రెడ్డి,సోలిపురం శ్రీకాంత్ రెడ్డి, తుర్కపల్లి మాజీ సర్పంచ్ తుమ్మల యుగేందర్ రెడ్డి,లువలిగొండ మాజీ సర్పంచ్ లలిత శ్రీనివాస్,అరూరు గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై చిన్నారి "తార"ను ఆశీర్వదించారు.

# పత్తి 'మద్దతు'లో కోత

**-క్వింటాలుకు రూ.50 తగ్గిస్తూ సీసీఐ నిర్ణయం**
**24 నుండే అమలులోకి**
**-ఆందోళనలో దూది రైతులు**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారింది పత్తి రైతుల పరిస్థితి. సీసీఐ ఇప్పటికే తేమ పేరిట కొర్రీలు పెడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా మద్దతు ధరలో క్వింటాలుకు రూ.50 కోత విధిస్తూ తీసు కున్న నిర్ణయంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. నల్గొండ జిల్లాలో చాలా మంది ధర పెరుగుతుందనే ఆశతో పత్తిని విక్రయించకుండా ఇళ్లలోనే నిల్వ ఉంచారు. అయితే తగ్గిన మద్దతు ధర ఈనెల 24 నుంచి అమలులోకి వచ్చిందని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే పత్తి పింజ పొడవు తగ్గడంతో ధరలో కోత విధించినట్లు రైతులు పేర్కొంటున్నారు. సీసీఐ నిర్ణయంతో తమకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నాణ్యత పేరిట ధరలో కోత...

అక్టోబర్ 24న నల్గొండ జిల్లా లోని మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. దాదాపు నెల రోజుల్లోనే సీసీఐ



ధరలో కోత విధించింది. మొదటగా నల్లగొండ జిల్లాలో ఎల్1 కింద 9 కొనుగోలు సెంటర్లు ప్రారంభం కాగా ఆ తర్వాత ఒక్కొక్కటిగా ఓపెన్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 23 సెంటర్లను ప్రారంభించారు. ఇంత త్వరగా నాణ్యత పేరిట కోత విధించడంపై రైతులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే పత్తికి మద్దతు ధర లభించడం లేదు. 8 నుంచి 12 శాతం తేమ ఉంటేనే సీసీఐ కొనుగోలు చేస్తోంది. ఇందులో 8 శాతం ఉన్న పత్తికి క్వింటాలుకు రూ.8110 చెల్లిస్తుండగా, ఆ తర్వాత 9 నుంచి 12 శాతం వరకు ఉంటే ధరలో కోత విధిస్తున్నారు. నెలరోజుల్లోనే నాణ్యత పేరిట కోత విధిస్తుండగా, రానున్న రోజుల్లో మరింత కోత ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 24 నుంచి ధర రూ. 8060....

**ఈనెల 24 నుంచి క్వింటాలు పత్తి ధర రూ.8,060తో కొనుగోలు చేస్తున్నారు.**

సీసీఐ వారు నల్గొండ మార్కెట్ యార్డుకు వచ్చే పత్తిని శాంపిల్ చేస్తున్నారు. టెస్ట్ కోసం ల్యాబ్ కు పంపిస్తున్నారు. కొన్ని సార్లు పింజపొడవు 29.1 నుంచి 29.49 ఎంఎం తక్కువగా రావడంతో ధరలో కోత విధిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు ఇంటివద్దనే ఆరబెట్టి నాణ్యమైన పత్తిని మార్కెట్ కు తీసుకురావాలని అధికారులు పేర్కొంటున్నారు.

### కొనుగోలు చేసింది 3.58 లక్షల క్వింటాళ్లు...

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 3.58 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. అందులో సీసీఐ ద్వారా కొనుగోలు చేసిన పత్తి 2.58 లక్షల కింటాలు, ప్రైవేట్ ద్వారా కొనుగోలు చేసిన పత్తి 1లక్ష క్వింటాళ్లు.

### క్వాలిటీ పత్తిని తీసుకురావాలి....

**ఛాయాదేవి (జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నల్గొండ)**

రైతులు క్వాలిటీ తో కూడిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి. పత్తిని మిక్స్ గా తీసుకురావడం ద్వారా లాభం ఉండదు. ప్రస్తుతం వర్షాలు లేనందున తేమ శాతం కూడా తగ్గింది. సీసీఐ నిబంధనల మేరకు నడుచుకోవాలి. పత్తిలో ఏ గ్రేడ్ లేకపోవడం వల్ల ధరను తగ్గించారు. నాణ్యతతో కూడిన పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి.

## పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షర కలం**

బుధవారం కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబరు 11, 14, 17 తేదీల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం సర్వసిద్ధంగా ఉన్నదని . మొదటి విడత ఎన్నికలకు ఈ నెల 27వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదట ఎనిమిది మండలాల్లో ఎన్నికలు నిర్వ హించనున్నారు. ఇదిలా ఉండగా షెడ్యూల్ ప్రకటనతో మంగళవారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం ఓటర్లు 6,94,815 ఉండగా అందులో 3,40,743 పురుషులు, 3,54,050 మంది మహిళలు, 22 ఇతరులు ఉన్నారు. మూడు విడతలలో ఎన్నికలు జరగనున్నాయని మొదటి, రెండు విడతల్లో ఎనిమిది మండ లాల చొప్పున, మూడో విడత ఏడు మండలాల్లో ఎన్నికల నిర్వహి స్తారు. డిసెంబరు 11, 14, 17వ తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్ నిర్వహించి, అనంతరం ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు వెల్లడించనున్నారు. మొదటి విడతలో ఆత్మకూరు(ఎస్), అర్వపల్లి, మద్దిరాల, నాగారం, నూతనకల్, సూర్యాపేట, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లోని 159 గ్రామాల్లో 1,442 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. అదేవిధంగా అనంతగిరి, చిలుకూరు, చివ్వెంల, కోదాడ, మోతె, మునగాల, నడిగూడెం, పెన్పహాడ్ మండలాల్లోని 181 గ్రామాల్లో 1,628 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. మూడో విడతలో గరిడేపల్లి, హుజూర్న గర్, మఠంపల్లి, మేళ్లచెర్వు, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని 146 గ్రామాల్లో 1,318 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తారు.. జిల్లాలోని 23 మండలాల్లోని 486 గ్రామపంచాయతీలతో పాటు 4,388 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎన్నికల నిర్వహణ రాష్ట్రంలో లోకల్ బాడీ ఎన్నికలకు జరగనున్న నేపథ్యంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు ఇప్పటికే చేశామని జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో కాకుండా గ్రామ మండలాలలో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని తెలిపారు. పోలీస్ శాఖ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో పాటు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు ప్రశాంతం వాతావరణం లో జరిగేందుకు సహకరించాలని. విజ్ఞప్తి చేశారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సంబంధించి వార్తల విషయంలో ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉంటుందని అభ్యర్థుల పబ్లిసిటీకి సంబంధించి యాడ్స్ ప్రకటనపై ఎలక్షన్ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అలాగే పోటీ చేసే అభ్యర్థి ఖర్చు మైకు వస్తువులు పాంప్లెంట్లు. క్యాంపెయిన్ ఇతర ఖర్చులకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చు ప్రకారమే ఉండాలని,సర్పంచ్ అభ్యర్డులు జనరల్ స్థానాల్లో 2000, రిజర్వేషన్ స్థానాల్లో 1000,వార్డు మెంబర్స్ జనరల్ స్థానాల్లో 500,రిజర్వేషన్ స్థానాల్లో 250 రూపాయలు నామినేషన్ డిపాజిట్ చెల్లించాలని,గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపులు కూడా మూసి వేయించడం జరుగుతుందని, అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నగదు రవాణాపై నిఘా ఉంచామని అధికారులు పోలింగ్ సిబ్బంది, పత్రిక విలేకరులు ప్రతి ఒక్కరూ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తమ వంతు కృషి చేసి కృషిచేసి విజయవంతం చేయవలసిందిగా కలెక్టర్ కోరినారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డివిజనల్ పిఓ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నారాయణపేట కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

**(అక్షర కలం,నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 26)**



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలసి ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీపీఆర్ వో రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ వో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**నోడల్ అధికారులు పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలి**

**ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. మొదటి విడత ఎన్నికల నామినేషన్లు గురువారం నుండి ప్రారంభమవుతున్న దృష్ట్యా సంబంధిత నోడల్ అధికారి అవసరమైన అన్ని మెటీరియల్స్ తో సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా ఆర్వోలు, ఏఆర్ఓ లు, పిఓ, , ఏపిఓలకు, జోనల్ అధికారులు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని, నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం, సూక్ష్మ పరిశీలకులు, ఎంసీఎంసీ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కమిటీ, ఎక్స్పెండిచర్ కమిటీ తదితర కమిటీల నోడల్ అధికారులుగా నియమించబడిన అధికారులు, వారికి సంబంధించిన విధులను ఇబ్బంది లేకుండా నిర్వర్తించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ఆయా నోడల్ కమిటీల అధికారులతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యలు, ఎన్నికల పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. . ఎక్కడ అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నోడల్ అధికారులు మరోసారి వారికి కేటాయించిన విధులను పునఃచరణ చేసుకొని ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా చదివి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, నోడల్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## - స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం...

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్...

-జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు...

-ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన.....



మెదక్, నవంబర్ 26 (అక్షర కలం):-

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింపచేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాల యాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాలు వేరైనా దేశ పౌరులుగా మనమంతా ఒక్కటే

## రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ:



హైదరాబాద్: నవంబర్ 26,( అక్షర కలం న్యూస్):

రాష్ట్రాలు వేరైనా, భారతదేశ పౌరులుగా మనమంతా ఒక్కటేనని, పరస్పర సహకారంతో కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ -నార్త్ ఈస్ట్ కనెక్ట్‌లో భాగంగా రాజ్ భవన్ లో జరుగుతున్న ఆరోగ్య సదస్సులో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని



మాట్లాడుతూ, భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, భాషలు భారతదేశ బలం అని, ఆ భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ దేశాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇలాంటి సదస్సులు దోహద పడుతాయన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో తెలంగాణ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రమేదైనా, ఏ ప్రాంతంలో నివసించే ప్రజలైనా ఆరోగ్యం విషయంలో కోరుకునేది ఒక్కటే..అనారోగ్యం, అత్యవసర ఆపద వచ్చినప్పుడు తక్షణ, మెరుగైన వైద్య సేవలు పొందాలని, చికిత్స అయ్యే ఖర్చు అందుబాటులో ఉండాలని అనుకుంటారు.ప్రభుత్వాలుగా ప్రజలకు ఏది అవసరమో అది ఇస్తూ, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం మన బాధ్యత అన్నారు. ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. క్షేత్రస్థాయిలో సబ్ సెంటర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రైమరీ, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవఖాన్ల ద్వారా ప్రివెంటివ్ అండ్ ప్రైమరీ హెల్త్ సర్వీసెస్ అందిస్తున్నామన్నారు.సెకండరీ లెవల్‌లో (184) కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటళ్లలో స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. గాంధీ, ఉస్మానియా వంటి 48 టీచింగ్ హాస్పిటల్ల ద్వారా టెర్షియరీ కేర్ సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు ఉస్మానియా నూతన హాస్పిటల్, హైదరాబాద్‌లో 3 టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ హెల్త్ సిటీ నిర్మిస్తున్నాం అని తెలిపిరు. 32 డయాగ్నస్టిక్స్ ద్వారా ప్రభుత్వ దవాఖాన్లకు వచ్చే పేషెంట్లకు ఉచిత, నాణ్యమైన డయాగ్నస్టిక్స్ సేవలు అందిస్తున్నాం. ఈ సేవలను ట్రైబల్ ప్రాంతాల్లోనూ అందించేందుకు రాష్ట్రంలో ఉన్న 4 ఐటీడీఏల పరిధిలో హబ్స్ ప్రారంభిస్తున్నామన్నారు. ఇవేగాకుండా ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 2007లో ప్రారంభించుకున్నాంఅని పేర్కొన్నారు. ఒగా అందుతున్నాయని,డయాబెటీస్, హైపర్ టెన్షన్, కిడ్నీ, గుండె జబ్బుల వంటిపెరుగుతున్న నాన్ కమ్యునికెబుల్ డిసీజెస్ బర్డెన్‌ను ఎదుర్కొనేందుకు గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశాం. సుమారు 50 లక్షల మంది పేషెంట్లకు వన్ పాయింట్ డెస్టినేషన్‌గా ఈ క్లినిక్స్ సేవలు అందిస్తున్నాయని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 3 దయాలసిస్ సెంటర్ల ద్వారా సుమారు 1200 మంది పేషెంట్లకు డయాలసిస్ సేవలు అందించాం. ఈరోజు 102 దయాలసిస్ సెంటర్ల ద్వారా 12 వేల మంది పేషెంట్లు సేవలు అందిస్తున్నామని,సగటున 20 కిలోమీటర్లకు ఒక సెంటర్ ఉండే విధంగా మరో 79 సెంటర్లను ప్రారంభించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. దేశంలో, రాష్ట్రంలో పెరుగుతున్న కేన్సర్ కేసులను దృష్టిలో పెట్టుకుని ప్రతి జిల్లాలో డే కేర్ కేన్సర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకోచ్చామని తెలిపారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం కేపిటల్‌గా డెవలప్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

## కలెక్టరేట్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు....

మెదక్, నవంబర్ 26(అక్షర కలం):-







మెదక్ కలెక్టరేట్ లో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యతను వివరించి అధికారులు, సిబ్బంది భారత రాజ్యాంగం పీఠికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్య భావాలకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. కుల, మత, జాతీ, వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరునికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమన్నారు. రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులతో పాటు విధులు, బాధ్యతలు కూడా పౌరులు గుర్తెరిగి రాజ్యాంగం పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్ ఏ.వో యూనస్ , కలెక్టరేట్ పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 26 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాసబత్తుల ప్రసాద్ అనే వ్యక్తిని తేదీ 21 సెప్టెంబర్ 2025 నాడు సాయంత్రం 108 అంబులెన్స్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆ తర్వాత ఆ వ్యక్తికి సంబంధించిన వారు ఎవరు ఆస్పత్రికి వెళ్లలేదని, అతను చికిత్స పొందుతూ బుధవారం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రిలో మరణించాడు. ఈ వ్యక్తి గురించి సమాచారం తెలిసినవారు మందమర్రి పోలీసులకు ఈ నంబర్ ద్వారా 8712656570 సమాచారం అందించాలని, ప్రస్తుతం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహం ఉందని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ఏబీవీపీ చిట్యాల పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల : అక్షర కలం (నవంబర్ 26)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల పట్టణ నూతన కార్యవర్గాన్ని బుధవారం రోజున ఏబీవీపీ నలగొండ జిల్లా కన్వీనర్ జినుకుంట్ల జయేందర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఏబీవీపీ చిట్యాల పట్టణ కార్యవర్గంలో పట్టణ అధ్యక్షునిగా జాల మల్లేష్ , పట్టణ కార్యదర్శిగా వంగూరి గణేష్ , సంయుక్త కార్యదర్శిగా సిద్దు, యశ్వంత్ , బాలికల కన్వీనర్ గా సైనోజు కావ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రసంగిస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేద్దామని, ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుంచి వచ్చే



ప్రయోజనాలను వినియోగించుకునేలా చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు కొంపెల్లి సూర్య. నవ్య శ్రీ , రమ్య శ్రీ , ధరణి తరుణ్, ఫణింద్ర, ముజాహిదుద్ద్, శశి , శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి అంక్షా రెడ్డి....

- ఒక మహిళా శక్తిగా అంక్షా రెడ్డి మరింత ఎదగాలని ఆకాంక్ష...

- సీనియర్ నాయకుడు బుద్ద భాగ్యరాజ్...

- వెల్లివిరిసిన అభినందనలు....

మెదక్, నవంబర్ 26( అక్షర కలం):-



సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన అంక్షా రెడ్డి గారిని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుద్ద భాగ్యరాజ్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ మహిళల నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుందని,ఆ దిశగా అంక్షారెడ్డి వంటి ధైర్యవంతమైన నాయకులు పార్టీకి బలం చేకూరుస్తారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు అంక్షా రెడ్డి పోషిస్తున్న పాత్ర ఆదర్శప్రాయమని, ఆమె కొత్త పదవిలో ప్రజలకు మరింత చేరువవుతూ సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా , బాలేష్ గుప్తా సి ఆర్ జానకిరాములు , ఆశాజ్యోతి మల్లేశం, సిద్ధి రాములు , లంబు వెంకటేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందాలంటే నూతనంగా ఆలోచించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26:

ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధించాలంటే నూతనంగా ఆలోచించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల ఆక్స్ ఫోర్డ్ పాఠశాలలో నిర్వహించిన 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, అధికారులు, పాఠశాల ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సైన్స్ రంగం రోజురోజుకి అభివృద్ధి చెందుతుందని, ఈ నేపథ్యంలో నూతన ఆలోచనల ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా ప్రతి రంగంలో అభివృద్ధి



అంచెలంచెలుగా జరుగుతుందని, విద్యార్థులను సాంకేతికత వైపుగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం అంతా ఆధునిక సాంకేతికతవైపు నడుస్తుందని, విద్యార్థులు సైన్స్ లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకోవాలని, నిరుత్సాహపడకుండా ఏకాగ్రతతో అభ్యసించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగం దేశానికి గర్వకారణం

జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26:

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన మనదేశంలో భారత రాజ్యాంగం ప్రజల జీవనానికి మార్గదర్శకమని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా, అనిత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, ఇతర శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై, రాజ్యాంగ నిర్మాత డా, బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు అయిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజలలో రాజ్యాంగంపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే రాజ్యాంగం ముందు మాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎస్పీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు...

మెదక్, నవంబర్ 26 (అక్షరకరం):-





మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ గారి అపార కృషిని స్మరించుకుంటూ, కార్యక్రమంలో భాగంగా ఎస్పీ రాజ్యాంగ పీఠికను సిబ్బందితో కలసి పఠనం చేశారు. భారత రాజ్యాంగం ప్రపంచంలో అత్యంత బలమైన ప్రజాస్వామ్య రాజ్యాంగాలలో ఒకటిగా నిలిచిందని, అందులో ప్రతిబింబించిన స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలు ప్రతి పౌరుడు, ముఖ్యంగా పోలీసు సిబ్బంది నిబద్ధంగా పాటించాల్సినవని తెలిపారు. ప్రజల హక్కులను రక్షిస్తూ, చట్టాన్ని సమానంగా అమలు చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని మరింత పెంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు సుభాష్ చంద్ర బోస్, శ్రీ రంగా నాయక్, సీఐలు కృష్ణమూర్తి, శ్రీ సందీప్ రెడ్డి, శ్రీ శైలేందర్, రామకృష్ణ, ఏఓ మణి, ఎస్ఐలు మరియు సిబ్బంది ప్రముఖంగా పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు.పంచాయతీ ఎన్నికల్లో..అన్ రిజర్వుడు స్థానాల్లో అన్ని చోట్లా నామినేషన్లు వేయాలని బీసీలకు ఆమె సూచించారు. 42 శాతం రిజర్వేషన్లలో ప్రధాన దోషి బీజేపీ అని ఆరోపించారు. బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు. ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. తన ఆరోపణలపై స్పందించి.. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంచి ఒరవడికి శ్రీకారం చుట్టారని అభిప్రాయపడ్డారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆక్రమించిన భూమి తనకెందుకని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రజలకు ఇస్తే సరిపోతుందని కవిత తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26:**

రాష్ట్రంలో రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అదనపు ఎన్నికల అధికారి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారి శంకర్ లతో కలిసి రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణ, నామినేషన్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయితీ ఎన్నికల ప్రకటన విడుదల అయినందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులు సమర్పించే అఫిడవిట్ తయారీలో నాన్ జ్యుడీషియల్ స్టాంప్ పేపర్ 50 రూపాయల కంటే తక్కువగా ఉండకూడదని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో



అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26:**



రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించు వివరాలను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని







**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26:**

రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలో పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టిఈపోల్ పోర్టల్ లో నమోదు చేయాలని, పోర్టల్ లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారా తెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితే ఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జియో కోఆర్డినేటర్స్, మ్యాప్ వివరాలు టిఈపోల్ పోర్టల్ లో నమోదు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయిన వెలుతురు, ర్యాంపు, త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు, సామాగ్రి ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాలు మండల కేంద్రాలలోని ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, వీడియో సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ లను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను కౌంటింగ్ కు 3 రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదనపు డిజిపి మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగదు సీజ్ చేసే సమయంలో అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో రెండవ సాధారణ పంచాయితీ ఎన్నికలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలలోని 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండవ విడతలో బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలలోని 114 సర్పంచ్, 996 వార్డు సభ్యుల స్థానాలకు, మూడవ విడతలో భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాలలోని 102 సర్పంచ్, 868 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసిఎంసి, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి ప్రారంభం

## విద్యార్థుల వివరాల్లో పొరపాట్ల సవరణకు బోర్డు కొత్త మార్గదర్శకాలు

## 30 వరకు నామినల్ రోల్స్ లో తప్పులు సరిచేసుకునే అవకాశం

## తల్లిదండ్రులకు మెసేజ్‌లు పంపనున్న ఇంటర్ బోర్డు

## విద్యార్థులకు అలర్ట్.. బోర్డు కొత్త మార్గదర్శకాలు..!

**హైదరాబాద్, అక్షర కలం,**

తెలంగాణ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఇంటర్ బోర్డు పరీక్షల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో, ప్రతీ సంవత్సరం పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో విద్యార్థుల వ్యక్తిగత వివరాలు, విద్యా సంబంధిత వివరాలు తప్పుగా నమోదు కావడం ఒక పెద్ద సమస్యగా మారుతోంది. పేరు, తండ్రి పేరు, గ్రూపు, మాధ్యమం, భాషా సబ్జెక్టులు వంటి కీలక అంశాల్లో తేడాలు రావడం వల్ల పరీక్ష సమయాన విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటారు.గతంలో పరీక్ష కేంద్రాల్లోనే విద్యార్థులు ఓఎంఆర్ పత్రాల్లో తప్పులు సవరించుకునే అవకాశం ఉండేది. చాలా సందర్భాల్లో తెలుగు స్థానంలో హిందీ ముద్రించబడడం, గ్రూప్ మారడం, తల్లిదండ్రుల పేర్లు తప్పుగా రావడం వంటి సమస్యల్ని అప్పటికప్పుడు సరిచేసుకునే అవకాశం ఉండేది. అయితే ఈసారి పరీక్ష కేంద్రాల్లో అలాంటి అవకాశం ఉండదని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. దీనికి బదులుగా, ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షలకు ముందుగానే వివరాల సవరణకు అవకాశం కల్పించనుంది. ఇందుకోసం డీఐఈవోలకు మరియు కాలేజీ ప్రిన్సిపాళ్లకు బోర్డు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థికి కాలేజీ ప్రిన్సిపాళ్లు నామినల్ రోల్స్‌ను చూపించి, అందులో ఉన్న అన్ని వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా కాలేజీలకు పిలిపించి వివరాలను క్రాస్ చెక్ చేయించి సంతకాలు తీసుకోవాలని సూచించింది. ఈ ప్రక్రియ ద్వారా ఓఎంఆర్ పత్రాల్లో వచ్చే పొరపాట్లను ముందుగానే పూర్తిగా నివారించవచ్చని బోర్డు భావిస్తోంది. అంతేకాక, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కాలేజీల్లో చదువుతున్న దాదాపు 10 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పరీక్షల ఫీజులు, గడువులు, నామినల్ రోల్స్ పరిశీలన, ప్రాక్టికల్స్ షెడ్యూల్ వంటి సమాచారాన్ని ఎస్ఎంఎస్‌ల రూపంలో పంపించాలనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పరీక్షల ఫీజు చెల్లించిన విద్యార్థులకు నవంబర్ 30 వరకు తమ నామినల్ రోల్స్‌లో ఉన్న పొరపాట్లను సవరించుకునే అవకాశం కల్పించింది. ఫీజు గడువు ముగిసిన తరువాత కూడా మరోసారి సవరణ అవకాశం ఇవ్వనున్నట్లు బోర్డు తెలిపింది. ప్రస్తుతం 92!! మంది విద్యార్థులు ఇప్పటికే పరీక్ష ఫీజులు చెల్లించడంతో, వివరాల ధృవీకరణ ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ విధంగా, ఇంటర్ బోర్డు విద్యార్థుల వివరాలను ఖచ్చితంగా సరిచేసుకునే అవకాశం అందించి, పరీక్షల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను ముందుగానే నివారించడానికి చర్యలు చేపట్టింది.

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

## హజరైన మంత్రులు, ప్రముఖులు

**హైదరాబాద్ అక్షర కలం,**

తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్విట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోజక వర్గంను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని నవీన్ యాదవ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పటికే నవీన్ యాదవ్ ఢిల్లీకి వెళ్లి హైకమాండ్ పెద్దల ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.

# పవర్ ప్రాజెక్టుల్లో రూ.50 వేల కోట్ల అవకతవకలు

## ఎన్టీపీసీ చౌక విద్యుత్ ఎందుకు తిరస్కరించారు

## పతి నిర్ణయంలో కమీషన్..ఇదే రేవంత్ పాలన”

## రేవంత్ ప్రభుత్వంపై మరోసారి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షర కలం,**

హరీష్ రావు మళ్ళీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ఘాటు విమర్శలు చేశారు. ఇప్పటికే ల్యాండ్ స్కాం బయట పెట్టిన తమ పార్టీ, ఇప్పుడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున జరుగుతున్న పవర్ స్కాంను వెలుగులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. అక్షరాల రూ.50 వేల కోట్ల భారీ మోసం జరుగుతోందని, దీనిలో 40 శాతం కమీషన్ తీసుకుంటున్నారని హరీష్ రావు ఆరోపించారు.రాష్ట్రంలో విధాన నిర్ణయాల కోసం నిర్వహించాల్సిన కేబినెట్ సమావేశాలు, ఇప్పుడు పంపకాల కోసం మాత్రమే జరిగుతున్నాయన్నారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశాలు వరుసగా భూ స్కాం, పవర్ స్కాం కోసం జరిగాయని ఆయన విమర్శించారు. తమ పార్టీ ఇప్పటికే రూ.5 లక్షల కోట్ల ల్యాండ్ స్కాం ను బయట పెట్టినా, ప్రభుత్వం దానిపై ఒక్క సమాధానం కూడా చెప్పలేదని హరీష్ రావు మండిపడ్డారు. రామగుండం, పాల్వంచ, మక్తల్ పవర్ ప్లాంట్లలో రూ.50 వేల కోట్ల భారీ అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. “రేవంత్ ప్రభుత్వం చేసే ప్రతి పనిలో ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమిషన్” అని వ్యాఖ్యానిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలలో ప్రజల ప్రయోజనం కంటే స్వప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని అన్నారు.కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అరాచకం రాజ్యమేలుతుందని కేసీఆర్ గతంలో చెప్పిన విషయం ఇప్పుడు నిజమవుతోందని హరీష్ వ్యాఖ్యానించారు. వాటాల విషయంలో తలెత్తిన అంతర్గత తగాదాల వల్ల మంత్రులే రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే వెంటనే డర్టీ పాలిటిక్స్‌కు తెర తీస్తున్నారని ఆరోపించారు.ఎన్టీపీసీ తక్కువ ధరకే విద్యుత్ అందించేందుకు సిద్ధంగా లేఖ రాసినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్టీపీసీ ప్రతిపాదనను ఎందుకు తిరస్కరించారో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామరచర్లలో పవర్ ప్లాంట్ నిర్మాణంపై గతంలో తీవ్రంగా విమర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. “కమీషన్ కోసమే కోమటిరెడ్డి పెదవులు మూసుకున్నారా?” అని హరీష్ వ్యంగ్యంగా ప్రశ్నించారు. పథకాల అమలుకు డబ్బుల్లేవని ప్రభుత్వం చెప్పుకుంటూనే, వేల కోట్లతో 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్లను డబుల్ కాస్ట్‌తో నిర్మించడం అంటే కమీషన్ల కోసం చేస్తున్న ప్రాజెక్టులేనని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రతి రోజు తన మాటలను మార్చుకుంటారని, ‘రామ్-రెమో’ లెక్క రోజుకో కొత్త కథ చెబుతున్నారని హరీష్ వ్యాఖ్యానించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ నవంబర్ 26 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామ కారోబార్ వెంకటేష్ కుమార్తె కీర్తి వివాహం లింగస్వామితో వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి,చెరుకు శివయ్య, గుర్రం లక్ష్మారెడ్డి,రేసు బుచ్చిరెడ్డి,బత్తిని లింగయ్య,కాసుల వెంకన్న,నోముల మల్లేష్, మైసోల్ల ప్రవీణ్,పులిపలుపుల రాములు,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు....

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని
### ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు
### నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు
### పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా



## సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచాయతీలకు సాధారణ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించి ఫిర్యాదులను పరిష్కరించాలని అన్నారు.రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో ఉన్న భవనం



దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని, పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాలను జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమీషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ. (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి. కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే సందర్భంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ టీ- పోల్ లో రిజర్వేషన్, పోలింగ్ లోకేషన్, పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ వివరాలు అప్ లోడ్ చేయాలని అన్నారు. 63 క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామ పంచాయతీలలో మొదటి విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల, ఓటరు జాబితా గ్రామంలోని మూడు ప్రాముఖ్య ప్రదేశాలలో అతికించడం, స్థానికంగా పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ర్యాలీలు, ఇతర సభ్యుల నిర్వహణకు అనుమతులు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం మార్కింగ్ చేయాలని అన్నారు. ఎన్నికల వ్యయ వివరాల నమోదు కోసం రేట్ లిస్ట్ ఫైనల్ చేసి పోటీ చేసే అభ్యర్థులకు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్ లకు నోటిసులు జారీ చేయాలని, అనుమతి లేకుండా ఎటువంటి రాజకీయ సంబంధ నోటిసులు ముద్రణ చేయవద్దని అన్నారు. ఎన్నికల సంబంధించి బిల్లులు వెంటనే సమర్పించాలని, కలెక్టరేట్ లో జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రాజకీయ పార్టీల, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసిన డబ్బులు ఆధారాలు పరిశీలించి విడుదల చేసేందుకు అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ, పోలింగ్ వివరాలు, ఇతర ఎన్నికల సంబంధించిన వివరాలు ప్రతి మండలం నుంచి అప్ డేట్ చేసే విధంగా వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టింగ్ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం తప్పనిసరిగా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలు, బ్యాలెట్ బాక్సులు, ఇతర పోలింగ్ సామాగ్రి మండల స్థాయిలో అందుబాటులో పెట్టాలని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ సిబ్బంది ,అధికారులు, పోలింగ్ సిబ్బంది, ఉద్యోగులు భాగస్వామ్యం కావద్దని సూచించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డీపీఓ ఆశాలత, డిఆర్డిఓ సన్యాసయ్య, ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీఓ నరసింహా రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి - రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలి:

### - సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల డిమాండ్.




**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి నవంబర్,26)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్ కే యం ) ఆధ్వర్యంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, తెలంగాణ రైతు సంఘం (ఏ ఐ కె ఎస్ ) జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య గౌడ్ ల అధ్యక్షతన సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తలుగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ సలీం మాట్లాడుతూ సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) జాతీయ కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నవంబర్ 26న రైతు ప్రదర్శనలు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 2021 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం సయుక్తా కిసాన్ మోర్చా నాయకులకు కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ రైతాంగానికి క్షమాపణ చెప్తూ రైతుల సమస్యల పరిష్కారానికై ఇచ్చిన రాతపూర్వక హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫారాసుల కనుగొనంగా రైతులు పండించిన అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు( సి2ా 50% ) గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలి. విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి. దేశవ్యాప్తంగా రైతులు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలి. మైక్రో ఫైనాన్స్ వడ్డీ రేటును నియంత్రించి రుణ గ్రహితులను చట్టవిరుద్ధంగా వేధించి దోపిడీకి గురి చేసే మైక్రో ఫైనాన్స్ లపై చట్టమైన చర్యలు తీసుకోవాలి. రైతులకు వడ్డీ రుణాలు ఇచ్చుటకై ఆర్బిఐ మిగులను నాబార్డ్ సంస్థకు బదిలీ చేయాలి. భారతదేశ పై అమెరికా 50 శాతం వాణిజ్య సు%శీ%ఖాన్ని రద్దు చేయాలి పాడి పరిశ్రమ స్వేచ్ఛ వాణిజ్య ని రద్దుచేసి భారతదేశానికి ఇతర దేశాల నుండి దిగుమతి సు%శీ%ఖాన్ని 11% ఎత్తివేయడాన్ని వెనక్కి తీసుకోవాలి. రైతులు పండిస్తున్న అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు అయ్యేటట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి గన్ని బ్యాగులు ఇవ్వకుండా రైతు వరి కోత అనంతరం ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని నిబంధనల వల్ల రైతాంగానికి అదనపు భారం పడుతుంది కాబట్టి ఈ నిబంధనలు ఎత్తివేసి రైతాంగానికి గని బ్యాగులు ఇవ్వాలి. కార్మికులు స్వాతంత్రానికి పూర్వం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకోవచ్చు దేశ కార్మిక వర్గాన్ని హక్కులు లేకుండా చేయడానికి ఉపయోగపడే లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మిక వర్గం విద్యార్థి యువజన మహిళ సంఘాలతో పాటు ప్రజాస్వామిక వాదులు కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరో ఢిల్లీ రైతాంగ ఉద్యమాన్ని పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, ప్రశాంత్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నరసింహులు, నారాయణ, పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, ఉపాధ్యక్షులు మహేష్, హాజీ మలంగ్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోవిందరాజ్, బలరాం, టి యు సి ఐ జిల్లా ఉపాదక్ష కార్యదర్శులు నరసింహులు, బోయిన్పల్లి రాము, అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి, తాయప్ప, విజయ్ బాబు, ప్రకాష్ , పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయికుమార్, జిల్లా కార్యదర్శి మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విబిఎన్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత.



**నాగార్జునసాగర్ అక్షర కలం**

నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీ కు చెందిన రాములు బుధవారం నాడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగయ్య ద్వారా మరణించిన రాములు ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వి.బి.ఎన్.ఫౌండేషన్ డైరెక్టర్ దాసరి నినన్ అంత్యక్రియలకు కావలసిన తక్షణ సహాయం క్రింద 5000 రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో విబిఎన్ ఫౌండేషన్ వాలంటీర్ సైదేందర్ రావు(చిట్టి) పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**మంగపేట, నవంబర్ 26 ( అక్షర కలం ) :**

ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రమైన మంగపేటలోని గంపోనిగూడెంలో మంగళవారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గంపోనిగూడెంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గోనె మధుసూదన రావు ఈ ఏడాది తొలిసారిగా అయ్యప్ప మాల ధరించాడు ( కన్నె స్వామి ). అయ్యప్ప దీక్ష తీసుకున్న గోనె మధుసూదన రావు తన దీక్షా కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద బ్రహ్మశ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి బృందం ఆధ్వర్యంలో, తన కుటీరం ( గంపోనిగూడెం కుటీరం) గురు స్వామి పిల్లలమర్రి కరుణాకర్ పర్యవేక్షణలో మహా పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన సురేష్ స్వామి ( టైలర్ సురేష్ ) తన బృంద సభ్యులతో ఆధ్వర్యంలో పడి పూజ వేదిక ( స్టేజీ ) కైలాసంలో శివయ్య నాట్యం చేస్తున్నట్లు చేసిన దివ్య అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ మహా పడి పూజ మహోత్సవానికి మండలంలోని పలు గ్రామాలలోని అయ్యప్ప స్వాముల కుటీరాలకు చెందిన గురు స్వాములు, అయ్యప్ప స్వాములతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



### గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట జిల్లాలో మొదటి విడతన 8 మండలాలలో 159 గ్రామపంచాయతిలు, 1442 వార్డ్ లకు గాను 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి తెలియజేశారు.



**సూర్యాపేట అక్షరకలం**

బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని హైదరాబాదు నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, పంచాయతీ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సూర్యపేట జిల్లాకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ వివరిస్తూ నామినేషన్ల స్వీకరణకు 44 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి విడత నామినేషన్లు ,ఎన్నికల కమిటీలు, ఇతర వివరాలకు సంబంధించిన అన్ని రిపోర్టులను టి పోల్ లో అప్లోడ్ చేశామని, అలాగే సమస్యత్మక,అత్యంత సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను సమర్పిస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమాలని తు.చ తప్పకుండా అమలు చేసేందుకు అవసరమైన సిబ్బందిని, ఇతర నోడల్ టీమూలను ఏర్పాటు చేశామన్నారు. ఎంసీఎంసీ, ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్లకు తీసుకున్న చర్యలు ,బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డివిజనల్ పిఓలు తదితరులు పాల్గొన్నారు.

# "ఆడెపు సతీష్ కు" ఘన నివాళి

### - ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"

**అక్షర కలం/ దానవాయిగూడెం:**



పాలేరు నియోజకవర్గ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కి చెందిన డబుల్ బెడ్ రూం లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఆడెపు సతీష్ ఇటీవల కాలంలో అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలుసుకున్న రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు మంత్రి కార్యాలయ ఇన్చార్జి దయాకర్ రెడ్డి సలహామేరకు స్థానిక కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు "చల్లా కృష్ణ " మృతుల కుటుంబాన్నికి , ఆర్థిక సహా యం అందించి కుటుంబానికి మనోధైర్యం ని నింపారు, బుధవారం రోజు "చల్లా కృష్ణ " అందుబాటులో లేకపోయినా తన టీం సభ్యుల ద్వారా"దశదిన కార్యక్రమానికి " తమ వంతు సహాయంగా చల్లా కృష్ణ 5,000/ రూపాయలు కుటుంబసభ్యులకు అందజేశారు. వారి కుటు ంబానికిఎల్లపుడూ కాంగ్రెస్ పార్టీ తరుపున అందుబాటులో ఉంటామని తన టీమ్ సభ్యుల ద్వారా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగంది పేర్కొన్నారు,

# పంట పొలాలను నిస్సారం చేయొద్దు

### - పత్తి, వరి కొయ్యలను కాల్చకుండా పంట పొలాల్లోని భూసారాన్ని, వాతావరణాన్ని పరిరక్షించుకుందాం - జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య..



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: పంట పొలాల్లో పత్తి, వరి కొయ్యలను తగులబెట్టి సారవంతమైన భూమిని నిస్సారం చేయొవద్దని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య రైతులకు సూచించారు. ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం, చింతగుర్తి, పరికలబోడుతండాలో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి సందర్శించారు. ఈ సందర్భంగా అయన రైతులతో మాట్లాడారు. సాగుచేసిన పొలంలో వ్యర్థాలను తగులబెడుతున్న రైతులకు అవగాహన కల్పించారు. ఇలా చేయడం వలన భూమిలో పంటలకు మేలు చేసే బాక్టీరియా నశించిపోతుందని, తద్వారా పంట దిగుబడి తగ్గుతుందని వివరించారు. అనంతరం పత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. వర్షాలకు పత్తి దెబ్బతిని పోయిందంటూ రైతులు ఆయనకు ఎకరువు పెట్టారు. మిర్చిపై తక్కువ ఫెస్టిసైడ్స్ వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమమంలో ఆయన వెంట ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి తదితరులు పాల్గొన్నారు.



## చదువుల తల్లికి ఆపన్నహస్తం



అక్షర కలం/భద్రాచలం

పట్టణానికి చెందిన కే. మేఘన ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సాధించి ప్రస్తుతం హైదరాబాదులో డిగ్రీ చదువుతోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా రూ.పది వేలు చెల్లించలేక ఆమె ఇంటర్‌కి సంబంధించిన సర్టిఫికెట్లను తీసుకోలేకపోయింది. అవి పట్టణంలోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాల దగ్గరే ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ మొదటి ఏడాది పరీక్షలు బుధవారం ప్రారంభమైనప్పుడు పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన ఇంటర్ మెమో, టి.సి., స్టడీ సర్టిఫికెట్లు లేని కారణంగా ఆమె పరీక్షలు మిస్సయ్యే పరిస్థితి ఏర్పడింది. దిక్కుతోచని స్థితిలో ఉన్న మేఘన తల్లి వరలక్ష్మికి సమాజ సేవకుడు కడాలి నాగరాజు అండగా నిలిచాడు. ఆయన కొంతమంది దాతలను సంప్రదించి పరిస్థితిని వివరించగా స్పందించిన విశ్రాంత ఉపాధ్యాయుడు గోర్స నాగరాజు రూ.ఐదు వేలు, ఆలీ మోటార్స్ అధినేత మై సర్ అలీ ఖాన్ మరో రూ.ఐదు వేలు అందించారు. ఈ మొత్తం రూ.పది వేలను సంబంధిత ప్రైవేట్ కళాశాల యాజమాన్యానికి అందజేయగా, వారు వెంటనే మేఘనకు అవసరమైన సర్టిఫికెట్లను అందించారు. వరలక్ష్మి ఆ సర్టిఫికెట్లను వెంటనే ఆన్లైన్లో కూతురికి పంపడంతో మేఘన తన డిగ్రీ పరీక్షలకు హాజరవ్వగలిగింది. తమకు అండగా నిలిచిన వారికి వరలక్ష్మి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కబడ్డీ క్రీడాకారులకు పండ్లు పంపిణీ

### మా యొక్క శ్రీసత్యం వర్మి బయో ఆర్గానిక్స్ సంస్థ ద్వారా కబడ్డీ క్రీడాకారులకు చేయూతనిస్తాం..... ఆర్గానిక్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ వై.రామానుజ...



అక్షర కలం నల్లగొండ



చత్రపతి శివాజీ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో నల్గొండ ఎన్జి కాలేజ్ మైదానంలో నిర్వహిస్తున్న నిరంతర కబడ్డీ కోచింగ్ క్యాంప్ నందు క్రీడాకారులకు ఆర్గానిక్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ వై.రామానుజ పండ్లు పంపిణీ చేశారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిరంతర సాధన ద్వారా, మంచి ఆహార అలవాట్ల ద్వారా, జీవితంలో ఏదైనా సాధించవచ్చునని తెలియజేస్తూ, త్వరలో మా యొక్క శ్రీసత్యం వర్మీ బయో ఆర్గానిక్స్ ద్వారా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడమే కాకుండా మా యొక్క సంస్థల ద్వారా కబడ్డీ క్రీడాకారులకు చేయూతనిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు బొమ్మపాల గిరిబాబు సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కేశవ్, నవీన్, బుర్రి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్ కు సంబంధించిన ఆర్వోలు,( స్టేజ్-వన్ ) ఏఆర్వోలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 8 మండలాలలోని 159



గ్రామపంచాయతీలు, 1442 వార్డులకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశమునకు అదనపు కలెక్టర్ కే సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి అప్పారావు హాజరయ్యారు.



# 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీ సర్పంచ్, 566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 7 మండలాల్లోని 192 గ్రామాలు, 1740 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 6 మండలాల్లోని 183 గ్రామాలు, 1686 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 7 మండలాల్లోని 191 గ్రామాలు, 1742 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం రెండు గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండవ విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడవ విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు, తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని, మరుసటి రోజు అప్పీళ్లను స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండవ విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడవ విడత




పంచాయతీలకు డిసెంబర్ 9 మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 166 ఎస్టి (మహిళలు 75, జనరల్ 91), 110 ఎస్సీ (మహిళలు 48, జనరల్ 62), 54 బీసి (మహిళలు 24, జనరల్ 30), 236 అన్ రిజర్వ్డ్ క్యాటగిరి (మహిళలు 112, జనరల్ 124) లుగా రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 7 లక్షల 95 వేల 138 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటా రని, 708 పోలింగ్ లొకేషన్ లలో 5168 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, సర్పంచ్ ఎన్నికలకు 9 లక్షల 51 వేలు, వార్డు సభ్యుల ఎన్నికలకు 9 లక్షల 51 వేల బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేశామని, 4894 జంబో, 852 మీడియం బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 566 రిటర్నింగ్ అధికారులు, 3442 పోలింగ్ అధికారులు, 4217 ఇతర పోలింగ్ అధికారులు, 15 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 15 స్టాటిక్ సర్వేలైన్స్ బృందాలు, 76 జోనల్ అధికారులు, 25 టిఓటీ, 241 రూట్ అధికారులు నియమించామని, 20 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, 191 రిసెప్షన్ కేంద్రాలను, 566 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1858 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ కు ఏర్పాట్లు చేశామని, 648 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదు నమోదు చేయాలనుకునే వారు 1077 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా ఎం.సి.ఎం.సి. అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

### -కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై మోడీకి ప్రతిఘటన తప్పదు

### -రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



కేంద్ర బిజేపీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను అలాగే కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం వద్ద జరిగిన సిఐటియు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2021 సంవత్సరంలో రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడింపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలి. కనీస మద్దతు ధరల చట్టం కొనుగోలుకు గ్యారెంటీ చేయాలని వెంటనే ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లోని అన్ని మండలాలో మార్కెట్‌లను అందుబాటులోకి తేవాలని రైతులు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణ మాఫీ పథకాన్ని ప్రకటించి. మైక్రో ఫైనాన్స్ దోపిడీని అరికట్టాలి, రుణగ్రహీతలను చట్టవిరుద్ధంగా వేధించడంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యుత్, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దు. స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు. విద్యుత్ బిల్లు – 2025 ను రద్దు చేయాలి. గృహవినియోగ దారులందరికి నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. రైతులు, కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను అలాగే కార్మికుల హక్కుల కాలరాయటానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. భారతదేశంలో సాధారణ పంటల సమయంలో పంట ధరలను తగ్గించే అన్ని వ్యవసాయ పంటల దిగుమతులను నిషేధించండి. వరదలు, ప్రకృతి వైపరీత్యాలను జాతీయ విపత్తులుగా ప్రకటించాలి. అన్ని విపత్తు ప్రభావిత రాష్ట్రాలకు రూ.1 లక్ష కోట్ల పరిహారం ఇవ్వాలి. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల పరిహారం ఇవ్వాలి. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. ఈ పథకం ద్వారా 200 రోజుల పని, రోజు కూలీ రూ.700 ఉండేలా చర్యలు తీసుకోవాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. క్యాజువల్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయాలి. నియామకాలపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగం సంస్థలలో ఖాళీగా ఉన్న 65 లక్షల పోస్టులను భర్తీ చేయాలి. పాత పెన్షన్ పథకాన్ని పున రుద్ధరించాలి రిజర్వేషన్ల ను కాపాడటానికి ప్రైవేటీకరణను ఆపాలి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సామాజిక రిజర్వేషన్లను కఠినంగా అమలు చేయాలి. వ్యవసాయ భూమిని విచక్షణారహితంగా సేకరించడాన్ని ఆపాలి. పునరావాసం కోసం ప్రజల హక్కులను గౌరవించాలి. బుల్డోజర్ రాజ్ వద్దు, యుద్ధోన్మాద అధికార యంత్రాంగంపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ బాధితులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 4రెట్లు, పట్టణప్రాంతాల్లో 2రెట్లుపరిహారం ఇవ్వాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి. కనీస వేతనాల హక్కును రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, రాష్ట్ర మహిళ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల, కెవిపిఎస్, జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సిఐటియు జిల్లా నాయకులు డబ్బికారి మల్లేష్, ఎండి. సలీం, డి. సత్తయ్య, అవుట రవీందర్, రైతు సంఘం జిల్లా నాయకులు కుంభం కృష్ణారెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లూర్దు మారయ్య, మన్నెం బిక్షం, కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం, సిబ్బందిచే ప్రతిజ్ఞ

మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 26 అక్షర కలం ప్రతినిధి:-

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ తుంగపిండి రాజలింగు రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ.. డా. బి.ఆర్. అంబేడ్కర్ భారత రాజ్యాంగ రచనలో చేసిన అపారమైన కృషిని, ఆయన చూపిన దూరదృష్టిని, సామాజిక న్యాయం కోసం చేసిన నిరంతర పోరాటాన్ని స్మరించుకున్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అత్యంత సమగ్ర, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించే



రాజ్యాంగాలలో ఒకటిగా నిలవడానికి అంబేడ్కర్ పాత్ర అమోఘమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం వంటి మూల సూత్రాలను ఆచరణలో పెట్టాలని, రాజ్యాంగం కేవలం పుస్తకాల్లో ఉండే పత్రం కాదని, అది ప్రజల ప్రవర్తనలో ప్రతిఫలించాలి అని, ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించే రాజ్యాంగ ప్రతిజ్ఞను సిబ్బంది చదివి పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతలను నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణ ప్రసాద్, రెవెన్యూ ఆఫీసర్, టి. రాజేశ్వరి, మేనేజర్, ఏ. రాణి, సీనియర్ అసిస్టెంట్, ఈ. వసంత్ , జూనియర్ అసిస్టెంట్, ఏ. రఘురామ్, ఇంచార్జ్ టిఎంసీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు విజయవంతం:

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,26)

తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం గుండుమాల్ మండలం హన్మన్ పల్లి గ్రామంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ కే.రాములు మాట్లాడుతూ 76వ భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ మేధావి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల గూర్చి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను భారత పౌరులందరికీ సమానంగా కల్పించబడ్డాయని, పీడిత వర్గాలకు మార్గదర్శకంగా ఈ యొక్క హక్కులను పొందుపరచడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ లపై జరిగిన దాడులకు సంబంధించి జనవరి 25వ తేదీన హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి పబ్లిక్ ఇయర్ రింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో టీవీవీయూ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల్లో ఈ అధ్యయన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మరికల్ మండలం మహిళా కార్యదర్శి జే.మానస, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణ, మహిళా సంఘం అధ్యక్షురాలు అంజమ్మ, గ్రామ సంఘం అధ్యక్షురాలు నవనీత, ఫీల్డ్ అసిస్టెంట్ గాల్ రెడ్డి, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కిష్టయ్య, ఉపాధి హామీ కూలీలు చిన్నమ్మ, మొగులమ్మ, లక్ష్మి, శ్రీను, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## మరికల్ ల్లో శ్రీ వాసవి ఫార్మాసి ప్రారంభం .





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 26)

మరికల్: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో రైచూర్ రోడ్ లో నిజామొద్దీన్ కాంప్లెక్స్, ఎస్బిఐ బ్యాంక్ పక్కన, నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వాసవి ఫార్మసి ని డాక్టర్ దివ్య బుధవారం నాడు ప్రారంభించారు. ఈ ఫార్మసీలో ప్రతిఒక్క మెడిసిన్ అందుబాటు లో ఉందని ఫార్మాసిదారులు ప్రభాస్ వివరించారు. అనంతరం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీనివాసులు, ప్రభాస్, మురళీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ,నరసింహులు శెట్టి, సత్యనారాయణ శెట్టి ,కృష్ణయ్య శెట్టి, రాఘవేంద్ర శెట్టి, సురేష్ శెట్టి, గోపాల్ రెడ్డి,నరసింహులు శెట్టి, సత్యనారాయణ శెట్టి, కృష్ణయ్య శెట్టి,రాఘవేంద్ర శెట్టి, సురేష్ శెట్టి, డాక్టర్ దివ్య, మెడికల్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు నూతన వధూవరులకు ఆశీస్సులు



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు సాయి వెంకట్-రిషితలకు తన ఆశీస్సులు అందజేశారు.బూర రమేష్ బాబు-సునీతాదేవి దంపతుల కుమారుడు సాయి వెంకట్ పెళ్లి వేముల రవికుమార్-జయశ్రీ దంపతుల ఏకైక కుమార్తె రిషితతో హన్మకొండ వడ్డేపల్లి 100 ఫీట్ల రోడ్డులోని పీజీఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో బుధవారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర,ఎర్రా నాగేంద్రబాబు, గూడ సతీష్,బూర సురేష్,బూర సతీష్,రంగరాజు దయాకర్,బూర సంజీవ్ తదితరులు హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులకు తమ ఆశీస్సులు అందజేశారు.

## భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు హృదయం వంటిది- ఏరియా జి.ఎం రాధాకృష్ణ

మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 26 అక్షర కలం ప్రతినిధి:-

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయ సిబ్బందితో కలిసి భారత రాజ్యాంగ పీఠిక (ప్రతిజ్ఞ)ను చేయించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు హృదయం వంటిది. ప్రతి భారత పౌరుడు అనుసరించాల్సిన ప్రాథమిక విలువలు, హక్కులు, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించిన గొప్ప పత్రం రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రగాఢ పరిజ్ఞానం, దూరదృష్టి, సమానత్వ భావజాలం నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తి అని




రాజ్యాంగం అందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించడానికి మార్గదర్శకంగా నిలుస్తుందని, సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగి తమ విధుల్లో పారదర్శకత, నిజాయితీ, సమానత్వం వంటి రాజ్యాంగ విలువలను పాటించడం రాజ్యాంగ స్ఫూర్తిని కార్యరూపంలో పెట్టినప్పుడే సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరింత బలపడతాయని, ప్రతిఒక్కరూ రాజ్యాంగంలోని హక్కులను కాపాడుకోవడం తోపాటు, తమపై ఉన్న బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం జి ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ రవి, డీజీఎం పర్సనల్ సిహెచ్. అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, ఏరియా ఈ అండ్ ఎం భగవతీ జ, ఎఫ్ అండ్ ఏ, డి జి ఎం, ప్రసాద్, ఐ ఈ డి (ఎస్ సి) కిరణ్ కుమార్, ఎస్టేట్ అధికారి వెంకట్ రెడ్డి, సీనియర్ పి.ఓ శంకర్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ గీతిక, జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాజ్యాంగ దినోత్సవంకి ముఖ్య అతిథి ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జాన్ మిల్టన్






అక్షర కలం/ భద్రాచలం

ఈ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటనమస్) లో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్య%శీ% లో జాతీయ రాజ్యాంగ దినోత్సవం ఘనం నిర్వహించిన ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జాన్ మిల్టన్ హాజరై భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం వారు జాతీయ రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం ని ఉద్దేశించి మాట్లాడుతు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ లిఖిత పూర్వకంగా రాజ్యాంగం లేనందున ముసాయిదా కమిటీ అధ్యక్షులైన అంబేద్కర్ ప్రపంచంలో ఉన్న అన్నీ దేశాలు రాజ్యాంగాలు అధ్యయనం చేసి భారతదేశానికి అవసరమయ్యే చట్టాలు గ్రహించి వాటిని భారత రాజ్యాంగం లో పొందుపరచి రాజ్యాంగ పరిషత్ లో నవంబర్ ఇరవై ఆరు పొందొమ్మిది వందల నలభై తొమ్మిది లో భారత రాజ్యాంగం ని ఆమోదించారు. ఆ సంధర్భాంగా ఈ రోజును భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వాహిస్తారు .డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగం లో అన్నీ వర్గలకు సామాజిక న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం నాలుగు స్తంభాలు జోడించి సాంఘిక-రాజకీయ- ఆర్థిక వంటి అంశాలు లో ఎలాంటి వివక్షత లేకుండా రాజ్యాంగ ప్రతిఫలాలు అందరికి అందాలి అన్న లక్ష్యంతోఈ రాజ్యాంగాన్ని తయారు చేశారు . ప్రతీ ఒక్కరు భారత రాజ్యాంగం ఔన్నత్యాన్ని గురించి తెలుసుకోవలన్నారు.అనంతరం జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చేత పొలిటికల్ సైన్స్ లెక్చరర్ వాడే.వీరస్వామి, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ హావిలా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్.శ్రీను, చరిత్ర అండ్ రాజనీతి శాస్త్రం ఇన్ఛార్జ్ అధ్యాపకులు డాక్టర్ కిరణ్ కుమార్, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ వాడే. వీరాస్వామి,మరియు అధ్యాపకుని,అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు

## సర్పంచ్ బరిలో మానే రామకృష్ణ

### బిఆర్ఎస్ వ్యూహాత్మక అడుగులు

అక్షర కలం/భద్రాచలం



భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణ పేరును ప్రకటించింది. తెలంగాణ ఉద్యమకారుడుగా పనిచేసిన మానే రెండువేల ఎనిమిది నుంచి పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారు. అంతేకాదు ఈ ప్రాంతంలో మానెకు గట్టి పరిచయాలు ఉన్నాయి.రెండు వేల పద్నాలుగు లో భద్రాచలం ఎమ్మెల్యే స్థానానికి సైతం మానే పోటీ చేసి పన్నెండు వేల ఎనిమిది వందల అరవై ఓట్లు ఆనాడే సాధించారు. టిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జిగా చాలా కాలం పాటు పనిచేశారు. భద్రాచలం నియోజకవర్గంలో ఆయనకు మంచి పేరుంది. వివాదరహితుడుగా, సౌమ్యుడుగా అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణ పేరును వ్యూహాత్మకంగా తెరపైకి తెచ్చింది. భద్రాచలం నియోజకవర్గంలో సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్ తన రాజనీతి చతురతను ప్రదర్శించి మానే రామకృష్ణను బరిలోకి దించారు. మానే గెలుపు ద్వారా బిఆర్ఎస్ ను బలోపేతం చేసి మన్యంలో గులాబీ జెండా ఎగురవేయాలని బిఆర్ఎస్ భావిస్తోంది. గతంలో రెవిన్యూ శాఖలో వీఆర్వో గా పని చేసిన మానే ఆనాడు ఉద్యమ సమయంలో ఉద్యోగానికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి పార్టీలో కొనసాగుతున్నారు.రెండు వేల పద్నాలుగు తర్వాత జరిగిన రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికల సమయంలో మానేకే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ అది సాధ్యం కాలేదు. తనకు ఎమ్మెల్యే టికెట్ వచ్చినా రాకపోయినా మానే ప్రజల మధ్య ఉంటూ వచ్చారు. ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాల్లో మానే చురుకుగా పాల్గొన్నారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీ మానే రామకృష్ణను భద్రాచలం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దించటంతో ఆయన గెలుపు నల్లేరుపై నడకే అని జోరుగా ప్రచారం సాగుతోంది. మానే పై స్థానికులకు ఉన్న సానుభూతి గెలిపిస్తుందని పలు వురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా స్థానిక ఆదివాసి నేతకే బిఆర్ఎస్ మద్దతు తెలిపింది.

## పంచాయతీ ఎన్నికల్లో ఎస్సి, ఎస్టీ, బీసీ లకు మద్దతు

- జనరల్ స్థానాల్లో పోటీ బీసీలకు సహకారం
- కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి...
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ గౌడ్

ఖమ్మం, నవంబర్ 26 :

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఎస్సి, ఎస్టీ, బీసీ , మైనార్టీ అభ్యర్థులకు తాము మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు విశ్వనాథ గౌడ్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గతంలో 22 శాతం రిజర్వేషన్ ఉండేదని...ఇప్పుడు 17 శాతానికి పరిమితం చేశారన్నారు. దీనిని 42 శాతానికి పెంచాలన్నారు...ప్రభుత్వం 42 జీవో ద్వారా బీసీ లకు 22 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, వాస్తవానికి 11.7 శాతం అమలైందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రఘునాథపాలెం, తిరుమలాయపాలెం మండలాల్లో ఒక్క పంచాయతీ నీ బీసీ లకు కేటాయించకుండా అన్యాయం చేశారన్నారు. ఈడబ్ల్యూ ఎస్ రిజర్వేషన్




ఎవ్వరూ అడగలేదని, దీనిపై ఎవ్వరూ కోర్టుకు వెళ్లలేదని అయినా అమలు చేస్తున్నారని అన్నారు. తమ పోరాటం రాజకీయ పార్టీలపై కాదని, కమ్మ, రెడ్లు, వెలమ సామాజిక వర్గాలపై ఉంటుందని అన్నారు. యువతకు, ఆశావహులకు స్వాగతం పలుకుతున్నామని, తమ పార్టీలో చేరాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ ప్రజాపతి, ఉమ్మడి జిలా సోషల్ మీడియా కన్వీనర్ సాయి చరణ్ పటేల్, టౌన్ నాయకులు కుసుమ శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారికీ కౌన్సిలింగ్..: ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

మద్యం మత్తులో ప్రయాణం చేయడం ద్వారా తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నగరంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 39మంది వాహనదారులకు జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు ఆనంతరం వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ... మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురైఎంతోమంది ప్రాణాలూ పోగొట్టుకుంటున్నప్పటికి వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం,వాహనం ఎటువైపు వెళ్తుందనే ధ్యాస లేకపోవడం, ఒకరు చేసే తప్పు వేరొకరి ప్రాణాల మీదకు తెస్తోందని అన్నారు, రహదారి భద్రతా నియమావళిని పాటించకుండా నిబంధనలను బేఖాతరు చేస్తూ వాహనాలు నడుపుతున్న వారి వల్లనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వివరించారు.

## ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన కల్లూరు ఏసిపి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



ఏన్కూర్ పోలీస్ స్టేషన్ ను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ సందర్శించారు. ఇటీవల కల్లూరు ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన నూతన ఏసిపి బుధవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు,. సిసిటి ఎన్ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

అక్షరకలం - నలగొండ టౌన్



భారత రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్పి సూచనలు మేరకు అడిషనల్ యస్పి రమేష్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకుంటూ, రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్పి మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని సూచించారు. రాజ్యాంగంలో పోలీసుల ప్రాధాన్యత ఎంతో విశిష్టమని, ప్రజల భద్రత, చట్ట అమలు, శాంతి పరిరక్షణలో పోలీసులు కీలక భూమిక వహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి డియస్పి మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాసులు, ఆర్ఐ లు సంతోష్, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

–జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

–మొదటి విడతన 14 మండలాలలోని 117 క్లస్టర్లలో నామినేషన్ల స్వీకరణ

–నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

–అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని ఆదేశం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న నల్గొండ, చండూరు డివిజన్లకు సంబంధించిన ఆర్వోలు,( స్టేజ్ వన్ ) ఏఆర్వోలు, ఎంపీడీవోలకు



ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 14 మండలాలలోని 117 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తూ.చా తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీడివో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, డిపిఓ వెంకయ్య, నల్గొండ, చండూరు ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, శ్రీదేవి, హాజరయ్యారు.


# మిర్యాలగూడలో చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్నన నిందితుడు మహిళ అరెస్ట్



మిర్యాలగూడ 26 నవంబర్ అక్షర కలం



బైక్ పై తిరుగుతూ మహిళల మెడలో బంగారు గొలుసు లాక్కెల్లిన చైన్ స్నాచింగ్ దొంగని మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ డీ ఎస్పీ కార్యాలయం లో డీ ఎస్పీ రాజశేఖర్ రాజు వెల్లడించిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన మందడి వినోద్ తాగుడు పేకాట ఆడుతూ జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు అప్పులు ఇచ్చిన వారి వత్తిడి పెరగడంతో అప్పులు తీర్చేందుకు దొంగ తనాలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నాడు ఈ నెల 14న మిర్యాలగూడలోని బంగారుగడ్డ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళను బైక్ పై అనుసరించి ఆమె మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని వెళ్ళాడు. దొంగిలించిన బంగారాన్ని హుజూర్ నగర్ కి చెందిన తన స్నేహితురాలు షేక్ నజ్మా కి ఇవ్వగా ఆమె శ్రీ రాం ఫైనాన్స్ లో తాకట్టు పెట్టి రూ. 2లక్షల 30 వేలు లోన్ తీసుకొచ్చింది. ఆ సొమ్ములో 80 వేలు అప్పులు తీర్చి మిగతాది పేకాట లో నష్ట పోయాడు. అయితే మళ్ళీ దొంగతనం చేసేందుకు మిర్యాలగూడ కి వచ్చిన వినోద్ వాహనాన్ని పోలీసులు రౌండ్ దగ్గర నిలిపి విచారించగా పారి పోయందుకు యత్నించగా అదుపులోకి తీసుకొని విచారించగ నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. వినోద్ వద్ద నుంచి 3తులాల 2గ్రాముల బంగారం సెల్ ఫోన్ బైక్ స్వాధీనం చేసుకున్న పోలీసులు అతని స్నేహితురాలు నజ్మా ని అదుపులోకి తీసుకొని కోర్టు కు రిమాండ్ కి తరలించినట్లు పేర్కొన్నారు. కేసు చేదనలో ప్రతిభ చాటిన సీఐ సోమనర్సయ్య, ఎస్సై రాంబాబు, ఏ ఎస్సై చంద్రయ్య, స్వర్ణ, అక్బర్, లక్ష్మయ్య, రామకృష్ణ డీ ఎస్పీ అభినందించారు



# చలికాలంలో జాగ్రత్త వహించాలి....

## -కొల్చారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రమేష్ .....

కొల్చారం, నవంబర్ 26( అక్షర కలం ):-

ఉదయం 8గంటల వరకు సైతం పొగమంచు వీడడం లేదు. చలిగాలుల ప్రభావంతో రాత్రితో పాటు పగటి ఉష్ణోగ్రతలు సైతం పడిపోతున్నాయి. సాయంత్రం 5గంటల నుంచి ఉష్ణోగ్రతలు క్రమక్రమంగా తగ్గుతూ తెల్లవారుజామున 3గంటల వరకు అత్యల్ప స్థాయికి చేరుకుంటున్నాయి. సాధారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు 30 నుంచి 40 డిగ్రీలు ఉండాల్సి ఉండగా 15 నుంచి 20డిగ్రీలకు తగ్గుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రత మరీ తక్కువగా నమోదవుతునన్నది. ముందస్తు జాగ్రత్తలతోనే ఉపశమనం లభిస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. చిన్నారులకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చలి బారిన పడకుండా స్వెటర్లు తొడిగించాలని, వేడి నీటితో స్నానం చేయించాలని, దూర ప్రయాణాలు తగ్గించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండె సంబంధ వ్యాధులున్న వారు, గుండె ఆపరేషన్ చేయించుకున్న వారు వాకింగ్ జోలికి వెళ్లొద్దని, చలికాలంలో ఎక్కువగా తిరిగితే రక్తనాళాలు గడ్డ కట్టి గుండెపోటు వచ్చే అవకాశాలు ఉన్నాయని, బీపీ, షుగర్ ఉన్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆస్తమా ఉన్న వారు నిత్యం వాడే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, చల్లగాలి తగలకుండా చూసుకోవాలని, చర్మం పొడిబారకుండా ఉండేందుకు గ్లిజరిన్ సబ్బులను వాడాలని వైద్యులు సూచిస్తున్నారు.

### చలికాలంలో కీళ్లనొప్పులు..

చలికాలంలో ఉదయం లేవగానే కొందరిలో ఒళ్లు, కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉంటాయి. కాళ్లు, చేతులకు అవసరమైన రక్తం సరఫరా కాకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతుందని వైద్యులు చెబుతున్నారు. చలికాలంలో ఊపిరితిత్తులు, గుండె వంటి భాగాలకు ఎక్కువగా రక్త సరఫరా జరుగుతుంది. కాళు ,, చేతులు, భుజాలు, కీళ్లకు తగినంత రక్తం సరఫరా కాదు. ఫలితంగా కీళ్లు బిగుసుకుపోయి నొప్పి వస్తాయి. అంతే కాకుం డా శీతాకాలంలో చాలామంది చలికి భయపడి ఎక్కువగా ఇంట్లోనే ఉండటానికి ఆసక్తి చూపుతారు. ఇంట్లోనే కదల కుం డా కూర్చోవడం, పడుకొని ఉండడం వల్ల కీళ్లకు, ఎముకలకు దన్నుగా నిలిచే కండరాలు, కండర బంధనాలూ బిగుసుకుం టాయి. ఇది మోకాళ్లు ఇతర భాగాల్లో నొప్పులకు కారణమవుతుంది.

### ఉపశమనం

ఉదయం లేవగానే కాళ్లూ చేతులూ ఆడించాలి. ఇంటిలోనైనా కనీసం అరగంట సేపు వ్యాయామం చేయాలి. తగినంత నీరు తాగాలి. దీని వల్ల కీళ్లు తేలికగా కదలడానికి అవకాశం ఉంటుంది. కీళ్ల నొప్పులకు మందులను వాడుతుంటే నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించాలి. గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. చేతికి గ్లౌజులు, పాదాలకు సాక్స్లు వేసుకోవాలి.

### వింటర్ వాకింగ్తో ప్రయోజనాలు

మంచి ఆరోగ్యం కోసం ప్రతి రోజూ వాకింగ్ చేయడం చాలా మంచిది. అయితే వాకింగ్ కాస్త వేగంగా ఉంటే ఆరోగ్యానికి మరింత మంచిది. శీతాకాలం వల్ల చాలా మంది వాకింగ్ను అశ్రద్ధ చేస్తుంటారు. అలా చేయకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకొని వింటర్లోనూ వాకింగ్ చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని చెబుతున్నారు.

### పొగమంచుతో జాగ్రత్త

ప్రస్తుతం రోడ్లపై పొగమంచు కమ్ముకోవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.



ఈమేరకు రవాణా శాఖ అధికారులు తగు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. వాహనం ముందు, వెనుక రేడియం స్టిక్కర్ అంటించుకోవాలని, సిగ్నల్ లైట్లు సరిగా పనిచేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలని, ముందున్న వాహనాలు కనిపించవు కాబట్టి గంటకు 40కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో వెళ్లొద్దని, లో భీమ్ లైట్లు వాడాలని, పొగమంచు ఉన్నప్పుడు ఫాగ్ లైట్లు వాడడం వల్ల 25మీటర్లు స్పష్టంగా చూడొచ్చని రోడ్డు, ట్రాన్స్పోర్టు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

### ఈ ఫలాలతో ప్రయోజనం..

మిగితా సీజన్ల కంటే శీతాకాలంలోనే జలుబు, ఫ్లూ వంటి శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇంట్లోనే ఒకరి నుంచి మరొకరికి ఇవి వ్యాపిస్తాయి. ఈ సీజన్లో మనకు లభించే కొన్ని పండ్లను తీసుకుంటే రోగ నిరోధక శక్తి మరింత పెరుగుతుంది. అలాగే అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి.

### ఆస్తమా బాధితులకు ఆహార సూచనలు..

మిగిలిన సీజన్లతో పోలిస్తే శీతాకాలంలో ఆస్తమా రోగులు కాస్త జాగ్రత్తగా ఉండాలి. చలి వాతావరణం, శీతల గాలులతో ఆస్తమా లక్షణాలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని వల్ల ఊపిరి తీసుకోవడం కొన్నిసార్లు చాలా ఇబ్బందిగా మారుతుంది. అలాగే ఈ సీజన్లో కొన్ని ఆహార పదార్థాలను కూడా వీరు దూరంగా ఉంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

ఐస్క్రీం, కూల్డ్రింక్స్ వంటి చల్లని పదార్థాలకు దూరంగా ఉండాలి.

పాలు, ఇతర డైరీ ఉత్పత్తుల కారణంగా ఆస్తమా పేషంట్లలో వ్యాధి లక్షణాలు తీవ్రమవుతాయి.

ఆస్తమా పేషెంట్స్ టీ/కాఫీ తాగకపోవడమే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇవి ఎక్కువగా తీసుకుంటే గ్యాస్ట్రిక్ సమస్యలు తలెత్తవచ్చని కొన్ని పరిశోధనల్లో తేలింది.వాల్నట్స్, పిస్తా వంటివి తినడం వల్ల ఆస్తమా మరింత తీవ్రమవుతుందని నిపుణులు అంటున్నారు. ఈ నట్స్లో కొన్ని పదార్థాలు ఆస్తమా లక్షణాలను ప్రేరేపిస్తాయట.

అందుకే ఆస్తమా పేషెంట్స్ చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినే ముందు డాక్టర్ సలహా తీసుకోవాలి.

విటమిన్–సీ ఎక్కువగాఉండే నారింజ, బత్తాయి లాంటి పండ్లను తింటే రోగ నిరోధక వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది. అలాగే జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం పొందవచ్చు.

యాపిల్లో ఉండే పీచు పదార్థాలు, విటమిన్లు, మినరల్స్ మన జీర్ణ వ్యవస్థకు మరింత మేలు చేస్తాయి.

అరటి మనకు తక్కువ ధరలో లభించే ఫలం. దీనిలో ఉండే పొటాషియంతో మన ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. అలాగే తక్షణ శక్తిని అందిస్తుంది.

కివీ పండ్లు, స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ ఫలాల్లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఈ సీజన్లో వచ్చే పలు రకాల ఫ్లూల నుంచి రక్షణ కల్పించడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

దానిమ్మ, ద్రాక్ష పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి

### జాగ్రత్తలు తప్పనిసరి

చలికాలంలో ముందస్తు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. ఉష్ణోగ్రతలు తగ్గుతున్న కొద్దీ వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందుకు అనుగుణంగా అన్ని పీహెచ్సీలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులను చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు గోరువెచ్చని నీటినే తాగించాలి. ఐక్రీంలు, కూల్డ్రింక్స్ ఇవ్వొద్దు, జంక్ఫుడ్, కొలెస్ట్రాల్ పెంచే ఆహారాలకు దూరంగా ఉండాలి. చలికాలంలో ఎక్కువగా గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ధూమపానం, మద్యపానం, మాంసానికి దూరంగా ఉండాలి. 20ఏళ్లు దాటిన వారు లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్ చేయించుకోవాలి. రోజూ వ్యాయమం తప్పనిసరి.



కొల్చారం మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్,

# ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి సుడిగాలి పర్యటన

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలతో పాటు, పలు ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కోటి రూపాయల అభివృద్ధికి అంకురార్పణ

ఖమ్మం ?నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో రూ. కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు.



– వివాహ వేడుకలకు హాజరు



మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి మధిర పట్టణంలో వేమి రెడ్డి శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహానికి, ఖమ్మం నగరంలోని పుట్టకోటలో ఇరకబోయిన ముక్కంటి కుమారుని వివాహానికి, అలాగే చర్చి కాంపౌండ్, శ్రీరామ్ హిల్స్ ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ రెడ్డిపల్లిలో పాపిట్ల శ్రీను కుమారుని, చెన్నబోయిన శ్రీను కుమార్తెల వివాహాలకు హాజరయ్యారు. కూసుమంచి మండలంలో కొత్తపల్లి మల్లయ్య, గోపె పెద్ద వెంకన్న కుమారుల, రాము కుమార్తె వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

– పలు ?కుటుంబాలకు సానుభూతి

మధిర మండలం ?దిడుగుపాడు గ్రామంలో ఇటీవల మరణించిన యన్నం కోటేశ్వరరావు తండ్రి కుటుంబాన్ని, వైరా పట్టణ కేంద్రంలో చనిపోయిన చింతనిప్పు సుధాకర్ కుటుంబాన్ని, అలాగే పోలా శ్రీను అమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

– ?డీసీసీ అధ్యక్షురాలికి అభినందన

లి?భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా నియమితులైన తోట దేవి ప్రసన్న కూసుమంచిలో మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆమెను అభినందించారు.



## భారత రాజ్యాంగంతో హక్కులకు రక్షణ.. ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

భారత రాజ్యాంగం అందరి హక్కులకు రక్షణ కల్పిస్తుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం లోని మౌలిక హక్కులు, బాధ్యతలు ప్రతి పౌరుడు తెలుసుకొని ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు, అధికారులు రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదర భావం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత భాం౯త రాజ్యాంగ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమానికి చండూర్ ఆర్డీవో శ్రీదేవి, కలెక్టరేట్ ఏవో మోతిలాల్ నాయక్, సి సెక్షన్ సూపరింటిండెంట్ కృష్ణమూర్తి హాజరయ్యారు.

## ప్రియదర్శిని జూరాల భూ నిర్వాసితులతో ముఖాముఖి:



- రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,26)

ప్రియదర్శిని జూరాల, సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్ల భూ నిర్వాసితులతో తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడ పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి లు ముఖాముఖి అయ్యారు. ఈరోజు మక్తల్ మండలంలోని అనుగొండ గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ భూమి నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని తెలియజేశారు. రైతులు తాము పడుతున్న ఇబ్బందులను మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకురాగా ఈ విషయాలను ఉత్తమ్ కుమార్ రెడ్డితో చర్చించారు. రైతులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన ఉంటుందని వారికి భరోసానిచ్చారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన మంత్రులు సంగం బండ, భూత్పూర్ రిజర్వాయర్లను అలాగే జూరాల బ్యాక్ వాటర్ ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు.





# సమర్థవంతంగా "6 గ్యారంటీల" అమలు


-రాష్ట్రంలో 60 వేల కోట్లతో ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధి

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

50 కోట్లతో చేపట్టిన పనులకు శంకుస్థాపన

బొట్టు గూడ ప్రభుత్వ పాఠశాలను వచ్చే నెలలో సిఎం చేతులమీదుగా ప్రారంభిస్తామని వెల్లడి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ







తెలంగాణ రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని నాగార్జునసాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేశిపురం ఎల్లమ్మ దేవాలయం వరకు మహబూబ్నగర్, నల్గొండ రహదారి ని నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ తో సహా నిర్మించేందుకు ఉద్దేశించి 50 కోట్ల రూపాయలతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వారం రోజుల్లో సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేషి పురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ధర్వేశిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని దర్వేషిపురం వద్ద ఇదివరకే 12 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డుతో పాటు, సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ మీడియన్ కట్టించామని తెలిపారు. అలాగే కొత్తపల్లి ముషంపల్లి రహదారుల తోపాటు, జిల్లాలో అన్ని రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అన్ని గ్రామాలకు రోడ్లతో పాటు, మురుగు కాలువలను నిర్మిస్తున్నామని, ఏఎంఆర్పి కాలువల లైనింగ్ కు 450 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. నల్గొండ పట్టణంలో ప్రధాన రహదారుల అభివృద్ధిలో భాగంగా సెంట్రల్ మీడియన్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని, బైపాస్ రహదారి చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలే బస్సులను నిర్వహించుకునేలా బస్సులు ఏర్పాటు చేసామని, 5 లక్షల రూపాయలతో ఒక్కొక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామని, రైతు భరోసా, సన్న బియ్యం, సన్న ధాన్యం పండించిన రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఇల్లు లేని పేదవారు ఉండకుండా ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. ప్రతి గ్రామంలో రేషన్ షాపు ఉండేలా చూసామని, తన నియోజకవర్గంలో 18 కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేశామన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, వచ్చే మూడేళ్లలో గ్రామాల స్వరూపాలను మారుస్తామని తెలిపారు. నల్గొండ పట్టణంలో దశలవారీగా ఇల్లు లేని వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరిగిందని, నల్గొండ నియోజకవర్గంలో కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాలలో మహిళల చేత రైస్ మిల్లుల నిర్వహణకు రైస్ మిల్లు కట్టించి ఇస్తామని, తద్వారా వారికి వచ్చే లాభాన్ని మహిళా సంఘాలు పంచుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో నిర్మించిన బొట్టు గూడ ప్రభుత్వ పాఠశాలను డిసెంబర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. నీటిపారుదల అభివృద్ధిలో భాగంగా సొంత నిధులు వెచ్చించి ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్, కంపచెట్లను తొలగించడం, బ్రాహ్మణవెల్లెముల ద్వారా చెరువులను నింపడం వంటివి చేసామని ఆయన వెల్లడించారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

-పిఓ, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

-ఆర్ఓల తో తక్షణమే టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పంచాయతీ అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లు, పంచాయతీ అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్షించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు, పిఓ, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని రకాల కమిటీలను చైతన్యం చేయాలని, అవసరమైన బందోబస్తు ప్రణాళిక, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఎన్నికల సంఘానికి నివేదిక పంపించాలన్నారు. నోడల్ అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, ఈనెల 27 నుండి స్వీకరించనున్న మొదటి విడత నామినేషన్ల సందర్భంగా ఆర్ఓల తో తక్షణమే టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.దిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మొదటి విడత నామినేషన్లకు తీసుకున్న చర్యలు, బందోబస్తు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అప్లోడ్ చేయటం, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, వివిధ రకాల కమిటీల ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పీ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955